SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 327. | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 30-01-2026

## జగన్‌కు అధికారం సూట్ కాలేదు: షర్మిల



- 2027లో జగన్ పాదయాత్ర చేస్తుండడంపై షర్మిల స్పందన
- ఈ యాత్ర ప్రజల కోసం కాదు అధికారం కోసమేనన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్
- జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని హితవు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు, వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జగన్‌కు అధికారం

## 'జల్ జంగిల్ జమీన్' స్ఫూర్తితో
# అరకును అభివృద్ధి చేస్తాం

బొర్రా గుహలను అభివృద్ధి చేస్తున్నాం..
జీవనోపాధి పెంచేందుకు చర్యలు..
అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఏపీ తూర్పు తీరం
అరకు ఉత్సవం మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తోందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు



అరకు ఉత్సవం మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తోందని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఏపీ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని వెల్లడించారు. అరకు ఉత్సవ్ -2026లో మంత్రులు కందుల దుర్గేశ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. అరకు ఉత్సవ్‌లో కళాకారులను మిగతా 2లో

బారామతిలో అజిత్ పవార్ అంత్యక్రియలు
నివాళి అర్పించిన నారా లోకేశ్
అంత్యక్రియలకు హాజరైన అనగాని, కృష్ణదేవరాయలు, మాగుంట
ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని సూచన
కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచన
గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణపై మంత్రుల ఉపసంఘం సమావేశంలో మంత్రి లోకేశ్
సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్‌లోని విధానాలను అధ్యయనం చేయాలన్న లోకేశ్
సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలన్న మంత్రి
ఫేక్ న్యూస్, కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు కట్టడి చేయాలన్న మంత్రి

## గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పట్ల 70 శాతం ప్రజలు
# సంతృప్తిగా ఉన్నారు

**అజిత్ పవార్ అంత్యక్రియల్లో నారా లోకేశ్**
**గంజాయి సాగును పూర్తిగా అరికట్టాం**
**పూర్తిగా అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి**
**చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి**



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భౌతికకాయాన్ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ సందర్శించి నివాళులు అర్పించారు. బారామతిలో నిర్వహించిన అజిత్ పవార్ అంత్యక్రియల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. దివంగత అజిత్ పవార్ కు నివాళులర్పించిన వారిలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మిగతా 2లో

## మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం: ప్రభుత్వానికి వైవీ స్ట్రాంగ్ వార్నింగ్



- తిరుమల లడ్డూ కల్తీ కేసులో కోర్టులో సీబీఐ నివేదిక సమర్పించిన నేపథ్యంలో అధికార కూటమి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది.
- తమ హయాంలో శ్రీవారి లడ్డూలో జంతు అవశేషాలు కలవలేదని సీబీఐ తేల్చిందని, కానీ కూటమి నాయకులే తమపై దుష్ప్రచారం చేశారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు.
- జగన్ ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందని, కానీ బుకాయిస్తున్నారని కూటమి నేతలు కౌంటర్లు ఇస్తున్నారు.

తిరుమల లడ్డూ కల్తీ కేసులో కోర్టులో సీబీఐ నివేదిక సమర్పించిన నేపథ్యంలో అధికార కూటమి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది.తమ హయాంలో శ్రీవారి లడ్డూలో జంతు అవశేషాలు కలవలేదని మిగతా 2లో

## పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు
# అదనపు నిధులు మంజూరు

**పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులకు ప్రోత్సాహం**

విశాఖలో ఏఐజీ ఆసుపత్రి ఏర్పాటుకు 9 ఎకరాల భూమి కేటాయింపు

టిడ్కో ఇళ్ల మౌలిక వసతుల కోసం రూ.4,450 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ

అమరావతిలో వీధిపోటు ప్లాట్ల స్థానంలో వేరేవి ఇచ్చేందుకు రైతులకు అవకాశం

అంతర్జాతీయ అథ్లెట్ జ్యోతి యర్రాజీకి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేయడం, మిగతా 2లో

## 'గీతం భూ కబ్జాపై పవన్ మాట్లాడాలి..
# పచ్చ మీడియాకు కళ్లు లేవా?'

**విశాఖలో భూ కేటాయింపులు దేశంలోనే పెద్ద స్కాం.**

విశాఖలో గీతం సంస్థ భూ కబ్జాపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ స్టాండ్ ఏమిటని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు.

గతంలో విశాఖలో ఊగిపోయిన పవన్ ఇప్పుడు ఎందుకు మాట్లాటం లేదు.

ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రం మీకు రాసి ఇచ్చినట్లు కాదు అని ఘాటు విమర్శలు చేశారు.




విశాఖలో గీతం సంస్థ భూ కబ్జాపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ స్టాండ్ ఏమిటని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు. గతంలో విశాఖలో ఊగిపోయిన పవన్ ఇప్పుడు ఎందుకు మాట్లాటం లేదు. విశాఖలో మిగతా 2లో

## కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం.. ప్రముఖ నేత సహా 15 మంది మృతి

మృతుల్లో ప్రముఖ మానవ హక్కుల నేత డియోజెనెస్ క్వింటెరో

టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ కంట్రోల్‌తో సంబంధాలు కట్

ప్రమాదంలో ఎవరూ బతకలేదని అధికారికంగా ప్రకటన




కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్?లో ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సటెనాకు చెందిన మిగతా 2లో

# ఒప్పందం చేసుకోకుంటే మారణహోమమే

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

బద్ధ శత్రువు ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి దాడుల హెచ్చరికలు చేశారు.

అణ్వాయుధాల్లో వినియోగం కోసం కొనసాగిస్తున్న అత్యంత నాణ్యమైన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని తక్షణం నిలిపేయాలని ఇరాన్‌కు సూచించారు.




బద్ధ శత్రువు ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి దాడుల హెచ్చరికలు చేశారు. అణ్వాయుధాల్లో వినియోగం కోసం కొనసాగిస్తున్న అత్యంత నాణ్యమైన మిగతా 2లో

## జగన్‌ను రాజకీయాల్లో లేకుండా
# చేయాలని చూస్తున్నారు.



- సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు.
- తిరుమల లడ్డూ కల్తీ పై కోర్టుకు సీబీఐ రిపోర్టు ఇచ్చిన నేపథ్యంలో ఆమె స్పందించారు.


సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు.తిరుమల లడ్డూ కల్తీ పై కోర్టుకు సీబీఐ రిపోర్టు ఇచ్చిన నేపథ్యంలో ఆమె స్పందించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ దుష్ప్రచారం చేసిందని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల అవశేషాలు లేవని మిగతా 2లో

ఉప్పాడ తీరప్రాంత కోత నివారణకు రక్షణ గోడపై ప్రధానంగా చర్చ
సీ వాల్ ప్రతిపాదనలకు కేంద్రం నుంచి సానుకూల స్పందన
తమ అమ్మ పుట్టిన రోజు అని, ఈ సందర్భంగా రెండు జిరాఫీ లను అడాప్ట్ చేసుకుంటున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.విశాఖను ఆయన సందర్శించారు.
జంతు సంరక్షణలో భాగంగా రెండు జిరాఫీలను తాను అడాప్ట్ చేసుకుంటున్నానని పేర్కొన్నారు.
ప్రతి ఒక్కరూ కూడా జంతు సంరక్షణకు కృషి చేయాలని పవన్ పిలుపునిచ్చారు.
అంతకుముందు జూలోని పూల తోటలను పవన్ కల్యాణ్ పరిశీలించారు.
ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై సీతాకోక చిలుకలు వాలుతూ చూపరులను ఆకట్టుకున్నాయి.
ఇక పవన్ కల్యాణ్ అయితే సీతాకోక చిలుకల వాలడంపై సంతోషం వ్యక్తం చేశారు.
తనను తాను జంతు ప్రేమికుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించుకున్నారు.

## మా అమ్మ పుట్టిన రోజు.. రెండు జిరాఫీలను
# అడాప్ట్ చేసుకుంటున్నా

**జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్**
**ఉప్పాడ రక్షణ గోడ ప్రాజెక్టుపై ముందడుగు!**
**కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ**
**రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చలు**

తమ అమ్మ పుట్టిన రోజు అని, ఈ సందర్భంగా రెండు జిరాఫీ లను అడాప్ట్ చేసుకుంటున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.విశాఖను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ జంతు సంరక్షణలో భాగంగా రెండు జిరాఫీలను తాను అడాప్ట్ మిగతా 2లో



## ఏపీకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు



- విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో స్త్రీశక్తి పథకంపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో కలిసి సమీక్షించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 40 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారన్న మంత్రి
- అధునాతన సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులు త్వరలో అందుబాటులో వస్తాయని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రవాణా రంగంలో కీలక మార్పులకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, త్వరలోనే రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో నిన్న స్త్రీశక్తి పథకంపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో మిగతా 2లో

# కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం.. ప్రముఖ నేత సహా 15 మంది మృతి

ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ రాజకీయ నాయకుడు, మానవ హక్కుల కార్యకర్త డియోజెనెస్ క్వింటెరో కూడా ఉండటంతో దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. HK4709 రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ విమానం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా విమానాశ్రయం నుంచి ఒకాన్యాకు బయలుదేరింది. 40 నిమిషాల ఈ ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్?తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అప్రమత్తమైన అధికారులు కురాసికా అనే మారుమూల గ్రామీణ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.విమానం ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన తర్వాత అందులో ఎవరూ ప్రాణాలతో మిగిలిలేరని అధికారులు ధ్రువీకరించినట్లు కొలంబియా రవాణా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఒప్పందం చేసుకోకుంటే మారణహోమమే

యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని తక్షణం నిలిపేయాలని ఇరాన్‌కు సూచించారు. మాట వినకపోతే మారణహోమం తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు తన సొంత సామాజికమాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌పెట్టారు. " భారీ స్థాయిలో యుద్ధనౌకలు, సైన్యం ఇరాన్ దిశగా కదులుతోంది. అత్యంత శక్తివంత ఆయుధాలతో, ఉత్సకతతో, సదుద్దేశంతో సాయుధులు ఇరాన్? వైపుగా వెళ్తున్నారు. ప్రతిష్టాత్మక యుద్ధ విమాన వాహకనౌక 'అబ్రహం లింకన్' ఈ బలగాలకు సారథ్యం వహిస్తోంది. వెనెజువెలాలో మాదిరే ఆపరేషన్?కు సిద్ధమవుతోంది. వెనెజువెలాలో తరహాలో మిషన్‌ను పూర్తిచేసేందుకు ఉత్సాహం చూపిస్తోంది. అవసరమైతే వేగంగా, హింసాత్మకంగా పని పూర్తిచేస్తారు. ఇరాన్ త్వరగానే చర్చలకు ముందుకొస్తుందని ఆశిస్తున్నా. అణ్వాయుధాలు ప్రయోగించాల్సిన పనిలేకుండానే సామరస్యంగా చర్చలు జరుపుదాం. సమయం మించిపోతోంది. ఇప్పటికైనా ఇరాన్ మాతో ఒప్పందం కుదుర్చుకోవాలి. లేదంటే ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్ సిద్ధంగా ఉంది. ఇరాన్ వినాశనం తప్పదు. మేం చేసే తదుపరి దాడి దారుణంగా ఉంటుంది. అలా జరక్కుండా చూసుకోండి" అని ట్రంప్? హెచ్చరించారు. దాడులు చేస్తామని భయాందోళనలు ఓవైపు పెంచుతూ మళ్లీ చర్చలకు కూర్చోవాలంటే కుదరదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్? అరాగ్చీ వ్యాఖ్యానించిన కొన్ని గంటలకే ట్రంప్ పైవిధంగా మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.

# మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం: ప్రభుత్వానికి వైవీ స్ట్రాంగ్ వార్నింగ్

సీబీఐ తేల్చిందని, కానీ కూటమి నాయకులే తమపై దుష్ప్రచారం చేశారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందని, కానీ బుకాయిస్తున్నారని కూటమి నేతలు కౌంటర్లు ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో టీటీడీ మాజీ చైర్మన్, ప్రస్తుత ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. విచారణపై తమకు నమ్మకం లేకనే..విచారణను కోరామని గుర్తు చేశారు. CBI రిపోర్ట్ రాకముందే కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. కూటమి నేతల తప్పుడు ప్రచారంపై మళ్లీ కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. తిరుమల లడ్డూలో జంతువుల కోవ్వు కలవలేదని జదీ× రిపోర్ట్ ఇచ్చిందన్నారు. తామ నిలిపివేసిన నాలుగు ట్యాంకర్లకు కూటమి ప్రభుత్వం అనుమతిచ్చిందని చెప్పారు. ఆ నెయ్యితో లడ్డూలు చేశారని.. దీనికి ప్రభుత్వం ఏం సమాధానం చెప్తుందని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు.టీటీడీ దేవస్థానానికి సంబంధించి కల్తీ నెయ్యి అంశంపై సుప్రీంకోర్టు నియమించిన సిట్.. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జ్ షీట్ సమర్పించిందని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఫైనల్ చార్జ్‌షీట్‌లో నెయ్యిలో కల్తీ జరిగిందని, కానీ జంతు కొవ్వు లేదని సిట్ చెప్పిందని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో స్వామివారికి సమర్పించే ప్రసాదంలో కూడా నెయ్యికి బదులు యానిమల్ ఫ్యాట్ వాడారని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని గుర్తుచేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఉండే శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి వచ్చిందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. దేశంలో ఎంతోమంది భక్తులు ఆందోళనకు లోనయ్యారని చెప్పుకొచ్చారు. స్వామి వారి ప్రసాదంలో జంతువు కొవ్వు కలిపారని వస్తున్న వార్తలపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే సిట్ విచారణపై తమకు నమ్మకం లేదని.. సుప్రీం కోర్టులో స్వతంత్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరిపించాలని పిటిషన్ వేశానని ప్రస్తావించారు.'విచారణ రిపోర్టు రాకుండానే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు మాట్లాడటం సరికాదని సుప్రీంకోర్టు కూడా చెప్పింది.

# జగన్‌కు అధికారం సూట్ కాలేదు: షర్మిల

సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారం చేతిలో ఉన్నప్పుడు ఆయన అసలు నైజం బయటపడిందని, ఆయన తన స్వభావం మార్చుకోవాలని హితవు పలికారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2027లో జగన్ చేపట్టనున్న పాదయాత్రపై ఆమె తీవ్రంగా స్పందించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు."ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే అతడికి అధికారం ఇచ్చి చూడాలని అబ్రహం లింకన్ అన్నారు. మనం జగన్‌కు అధికారం ఇచ్చి చూశాం. అతడి పనితీరు ఎలా ఉందో గమనించాం. జగన్‌కు అధికారం సూట్ కాలేదని అర్థమైంది" అని షర్మిల అన్నారు. జగన్‌లో స్వార్థం తగ్గి, ప్రజలకు సేవ చేసే గుణం పెరగాలని, అప్పటివరకు దేవుడు కరుణించడని, ప్రజలు కూడా ఆదరించరని ఆమె వ్యాఖ్యానించారు.2027 జూలైలో చేపట్టే పాదయాత్ర గురించి ఇప్పుడే ఎందుకు ప్రకటించాలని షర్మిల ప్రశ్నించారు. "ఆ యాత్ర కేవలం అధికారం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. మేం ఇప్పుడు ఉపాధి హామీ కూలీల కోసం యాత్ర చేస్తున్నాం. జగన్ ఎవరి కోసం, ఏ ప్రయోజనం కోసం యాత్ర చేస్తున్నారో చెప్పాలి" అని నిలదీశారు.గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రజలకు చేసిందేమిటని షర్మిల ప్రశ్నించారు. "మద్యపాన నిషేధం హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నకిలీ మద్యంతో ఏరులై పారించి వేల కోట్లు సంపాదించారు. వేల ఏళ్ల నాటి రుషికొండను బోడిగుండు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల మధ్యకు ఎప్పుడైనా వచ్చారా? కనీసం సొంత పార్టీ నాయకులకైనా అపాయింట్‌మెంట్ ఇచ్చారా? కేవలం ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభల పేరుతో హడావుడి చేశారు" అని తీవ్రంగా విమర్శించారు.

# ఏపీకి త్వరలో 750 ఎలక్ట్రిక్ బస్సులు

కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 40 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకాన్ని ప్రభుత్వం భారంగా కాకుండా, ప్రజల పట్ల బాధ్యతగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ విజయానికి 48 వేల మంది ఆర్టీసీ సిబ్బంది కృషే ప్రధాన కారణమని ఆయన ప్రశంసించారు. రాష్ట్రంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత ఆధునికీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రెట్రోఫిట్మెంట్? బస్సులపై పరిశీలన కొనసాగుతోందని, అధునాతన సౌకర్యాలతో కూడిన ఎలక్ట్రిక్? బస్సులను త్వరలో అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. పల్లెవెలుగు సర్వీసుల్లోనూ ఏసీ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేలా అన్ని ప్రాంతాల్లోనూ ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాని అనేక సమస్యలను కూటమి ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోందని రాంప్రసాద్?రెడ్డి తెలిపారు. టికెట్? ఆదాయంపైనే ఆధారపడకుండా ఆర్టీసీ కార్గో సర్వీసుల ద్వారా రూ.200 కోట్ల ఆదాయం ఆర్జించిందని మంత్రి వెల్లడించారు. కార్గో ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన జిల్లా అధికారులను ప్రశంసాపత్రాలు, నగదు పురస్కారాలతో సత్కరించారు. అనంతరం విజయవాడ బస్టాండ్?లోని కార్గో సర్వీసు నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు.

# జగన్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని చూస్తున్నారు.

కోర్టుకు సీబీఐ నివేదిక ఇచ్చిందని, అయినా జగన్ పై దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని ఆమె మండిపడ్డారు. దేవుడిని అడ్డంపెట్టుకుని జగన్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.సీఎం చంద్రబాబు ఇచ్చే ప్యాకేజీలను కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వేషాలు మార్చుతున్నారని విమర్శించారు. కల్తీ వివాదం బయటకు వచ్చిన సమయంలో పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేశారని గుర్తు చేశారు. మరి ఇప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఏ దీక్ష చేస్తారని రోజా ప్రశ్నించారు. తిరుమల లడ్డూ నెయ్యిలో కొవ్వు కలవకపోయినా భక్తుల మనోభావాలు దెబ్బతిశారని, ఇందుకుగాను ప్రజలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు.జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన రాసలీలల వీడియో వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది జనసేన కాదని, మహిళల జీవితాలతో ఆడుకుంటున్న 'కామసేన' అని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే శ్రీధర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఆమె సొంత నియోజకవర్గమైన నగరిలో వైసీపీ శ్రేణులతో కలిసి భారీ నిరసన చేపట్టారు.ఈ ఆందోళనలో భాగంగా తిరుపతి, చిత్తూరు జిల్లాల వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప తదితరులతో కలిసి రోజా ఏజేఎస్ కళ్యాణ మండపం నుంచి ఓం శక్తి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికార మదంతో ఒక మహిళా ఉద్యోగిని బెదిరించి, ఆమె జీవితాన్ని నాశనం చేసిన కీచక ఎమ్మెల్యేను తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఆడవాళ్లకు అన్యాయం చేస్తే రోమాలు పీకేస్తా, చర్మం ఒలుస్తా అని ఊగిపోయే పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎక్కడ? ఏం చేస్తున్నారు?" అని సూటిగా ప్రశ్నించారు.

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలన పట్ల 70 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనేత లావు కృష్ణదేవరాయలు, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఉన్నారు.మరోవైపు అజిత్ పవార్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. అంత్యక్రియలకు కేంద్రమంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ హాజరయ్యారు. మహారాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర మంత్రులు, ఇతర పార్టీలకు చెందిన కీలక నేతలు కూడా హాజరయ్యారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు పట్ల 70 శాతం ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, మిగిలిన 30 శాతం మంది కూడా సంతృప్తి చెందేలా దృష్టి సారించాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, ప్రణాళికలపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చేపట్టిన కఠిన చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు.పూర్తిస్థాయిలో అరికట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్జీవోల ఆధ్వర్యంలో డీ-అడిక్షన్ కేంద్రాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించాలని, డ్రగ్స్‌పై విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా కేజీ నుంచి పీజీ వరకు డ్రగ్-ఫ్రీ ఏపీ కరిక్యులమ్ అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈగల్ యాప్‌ను లీప్ యాప్‌కు అనుసంధానించాలని మంత్రి ఆదేశించారు.నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోషల్ మీడియా జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై సచివాలయంలో ఏర్పాటుచేసిన మంత్రుల బృందం సమావేశానికి మంత్రి లోకేశ్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్‌లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, మలేషియాలో మై డిజిటల్ ఐడీ, పాస్ పోర్టు వివరాలతో ఈ-కేవైసీ అనుసంధానం ద్వారా 16సంవత్సరాల పైబడిన వారికి మాత్రమే సోషల్ మీడియా యాక్సెస్ ఉందని వెల్లడించారు. చిన్నారులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్న విషయమై మంత్రుల బృంద సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. అయితే ఎంత వయోపరిమితి విధించాలనే విషయమై వివిధ దేశాల్లో చట్టాలను పరిశీలించాల్సిందిగా మంత్రుల బృందం అధికారులకు సూచించింది. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ పోస్టు చేసే వారితో పాటు కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే హెబిచ్యువల్ అఫెండర్స్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. దీనిపై చర్చించేందుకు గూగుల్, మెటా, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ కంప్లయన్స్ ఆఫీసర్లను కూడా వచ్చే జీవోఎం సమావేశానికి రప్పించాలని సూచించారు.సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసేవారిపై చర్యలు తీసుకునేందుకు సెక్షన్-46 ఐటీ యాక్ట్ ప్రకారం రాష్ట్రస్థాయి అడ్జుడికేటింగ్ ఆఫీసర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రప్రభుత్వ అధీనంలోని సహయోగ్ పోర్టల్ ద్వారా కొన్ని కేసుల విషయంలో చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కంప్యూటర్ రిలేటెడ్ ఎఫెండర్స్, సైబర్ లా ఎఫెండర్స్ కట్టడి, సైబర్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది.ఈ సమావేశంలో ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, హోంమంత్రి వంగలపూడి అనిత, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ అండ్ పీఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా ఠ డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదన (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ ఒపీఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్(ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) ఆధ్వర్యంలో ఇప్పటివరకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టినట్లు తెలిపారు. జీరో గంజాయి సాగు రాష్ట్రంగా ఏపీ మారింది. ఎన్ కార్డ్ ప్రణాళికతో పూర్తిగా అనసంధానించామని అన్నారు.

# మా అమ్మ పుట్టిన రోజు.. రెండు జిరాఫీలను అడాప్ట్ చేసుకుంటున్నా

చేసుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కూడా జంతు సంరక్షణకు కృషి చేయాలని పవన్ పిలుపునిచ్చారు.అయితే అంతకుముందు జూలోని పూల తోటలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌పై సీతాకోక చిలుకలు వాలుతూ చూపరులను ఆకట్టుకున్నాయి. ఇక పవన్ కల్యాణ్ అయితే సీతాకోక చిలుకల వాలడంపై సంతోషం వ్యక్తం చేశారు.తనను తాను జంతు ప్రేమికుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించుకున్నారు. అటవీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తూ జంతు సంరక్షణపై తన అభిమతాన్ని చాటుకున్నారు.పవన్ కళ్యాణ్ ఈ రోజు విశాఖపట్నం పర్యటనలో ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించారు.పర్యటనలో ఆయన జూ పార్క్‌లోని నూతన ఎలుగుబంట్ల ఎన్‌క్లోజర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత నీటి ఏనుగులు, నల్ల ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్లను సందర్శించి వాటి సంరక్షణ, ఆహారం, పేర్ల వివరాలను జూ క్యూరేటర్ నుండి తెలుసుకున్నారు. ఏనుగులు, జిరాఫీలకు స్వయంగా ఆహారం అందిస్తూ, జంతు సంక్షేమంపై తమ ప్రత్యేకత చూపించారు. సీతాకోక చిలుకలతో పవన్ ఒక చిన్నపిల్లాడిలా ఆడుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది.ఈ సందర్భంగా తన తల్లి అంజనా దేవి పుట్టినరోజు సందర్భంగా జూ పార్క్‌లోని రెండు జిరాఫీలను ఏడాదంతా దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. జిరాఫీల సంరక్షణకు కావలసిన మొత్తం ఖర్చును స్వయంగా భరిస్తానని ఆయన తెలిపారు.పవన్ కళ్యాణ్ జంతు సంరక్షణలో కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కంబాలకొండ ఎకో పార్క్‌లో నగర వనం ప్రారంభించి, చెక్క వంతెనపై కనోపీ వాక్ చేశారు. మార్గంలో మొక్కల వివరణలను అధికారులు వివరించారు. ఈ పర్యటన ద్వారా పర్యావరణ పరిరక్షణ, జంతు సంక్షేమం పై ప్రజల అవగాహన పెరుగుతుందని భావిస్తున్నారు.తన తల్లి అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా రెండు జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్ కళ్యాణ్.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు, ప్రత్యేకించి ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. ఢిల్లీలోని అమిత్ షా నివాసంలో సాయంత్రం 5 గంటల సమయంలో ఈ సమావేశం జరిగింది.ఉప్పాడ ప్రాంతంలో సముద్రపు కోతను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారంగా 'సీ ప్రొటెక్షన్ వాల్' (సముద్ర రక్షణ గోడ) నిర్మాణ ప్రతిపాదనపై పవన్ చర్చించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతిని ఆయన అమిత్ షాకు వివరించారు. కాకినాడ జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఈ ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ టెక్నికల్ అడ్వైజరీ కమిటీకి సమర్పించింది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం పట్ల పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రూ. 320-323 కోట్ల అంచనా వ్యయంతో ఈ రక్షణ గోడను నిర్మించనున్నారు.పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ పరిధిలోనే ఉప్పాడ ఉంది. అక్కడి ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సముద్రపు కోత సమస్యకు కేంద్రం సహకారంతో శాశ్వత పరిష్కారం కనుగొంటానని ఆయన గతంలో హామీ ఇచ్చారు. ఆ దిశగా ఈ భేటీ ముందడుగుగా కనిపిస్తోంది. సమావేశం ఫలప్రదంగా జరిగిందని పవన్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు అదనపు నిధులు మంజూరు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశం అనంతరం సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. డ్యామ్ నిర్మాణానికి అవసరమైన రాయిని సేకరించేందుకు రూ. 247 కోట్లు, లెఫ్ట్ సైడ్ కనెక్టివిటీలో నావిగేషన్ టన్నెల్ నిర్మాణం కోసం రూ. 4.49 కోట్ల అదనపు బడ్జెట్?కు కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. డ్యామ్ నిర్మాణానికి 71.63 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం కాగా, గతంలో తవ్విన రాళ్లలో 50% మాత్రమే నాణ్యంగా ఉన్నాయని, అందువల్ల హిల్ నెం. 902 నుంచి కొత్తగా రాయిని వెలికితీయడానికి ఈ నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ కు అప్పగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద టిడ్కో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతుల కోసం హడ్కో నుంచి రూ. 4,450 కోట్ల రుణం పొందేందుకు ఏపీ టిడ్కోకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీని కేబినెట్ రాటిఫై చేసింది. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం జూన్ నాటికి పెండింగ్ ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్ల కోసం వచ్చిన 10 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, 2029 నాటికి అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యమని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. అమరావతిలో భూసమీకరణలో భాగంగా ప్లాట్లు పొందిన రైతుల్లో వీధిపోటు, ఇతర వాస్తు సమస్యలు ఉన్న 112 మందికి వేరే ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్?కు అధికారం ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ అవకాశం ఒరిజినల్ అలాటీలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అలాగే, రాజధాని ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే రూ. 5000 పెన్షన్?ను, వారి తల్లిదండ్రులు మరణిస్తే మైనర్ పిల్లలకు బదిలీ చేసేందుకు కూడా ఆమోదం లభించింది.విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ఏఐజీ (ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ) ఆసుపత్రి ఏర్పాటుకు ఎండాడలో 9.04 ఎకరాల భూమిని కేటాయించారు. ఎకరాకు రూ. 5 కోట్ల చొప్పున ఈ భూమిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల కోసం అవసరమైన నేపియర్ గ్రాస్ పెంపకానికి భూములను కేటాయించారు. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో సుమారు 1544 ఎకరాలను ఎకరాకు రూ. 15,000 వార్షిక లీజు ప్రాతిపదికన కేటాయించారు.ఇక కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టుల వద్ద ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి అవసరమైన భూములను ఏపీ మారిటైమ్ బోర్డుకు బదలాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ కోసం ఏపీఐఐసీకి 77.33 ఎకరాలను ఎకరాకు రూ. 7.5 లక్షల చొప్పున కేటాయించారు. దీంతోపాటు రాష్ట్రంలో మెగా సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం అనంతపురం, అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లో వేల ఎకరాల భూమిని లీజుకు ఇచ్చేందుకు కూడా మంత్రిమండలి అంగీకరించింది. పేదరికం నుంచి వచ్చి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న జ్యోతికి ఇప్పటికే ప్రభుత్వం రూ. 76.25 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందించిందని, భవిష్యత్తులో శిక్షణ కోసం కూడా ఆర్థిక సహాయం అందిస్తుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.తిరుపతి లడ్డూ ప్రసాదం నాణ్యతపై వచ్చిన ఆరోపణల గురించి కేబినెట్?లో చర్చ జరిగిందని మంత్రి తెలిపారు.

# 'గీతం భూ కబ్జాపై పవన్ మాట్లాడాలి.. పచ్చ మీడియాకు కళ్లు లేవా?'

భూ కేటాయింపులు దేశంలోనే పెద్ద స్కాం. ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రం మీకు రాసి ఇచ్చినట్లు కాదు అని ఘాటు విమర్శలు చేశారు.విశాఖలోని గీతం యూనివర్సిటీ భూములను వైఎస్సార్‌సీపీ నేతలు పరిశీలించారు. రుషికొండ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి గీతం యూనివర్సిటీ వరకునేతల పాదయాత్రగా వెళ్లారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కన్నబాబు, కేకే రాజు, మాజీ మంత్రి అమర్నాథ్ నియోజకవర్గ సమన్వయకర్తలు కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలంటూ నినాదాలు చేశారు. గీతం భూ కబ్జాపై సీబీఐ విచారణ వేయాలంటూ డిమాండ్ చేశారు.అనంతరం శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ..'చంద్రబాబు భూ దోపిడీని అడ్డుకోవడానికి గీతం యూనివర్సిటీకి వచ్చాము. చంద్రబాబు కుటుంబ సభ్యులు వేల కోట్ల భూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఐదువేల కోట్ల భూమి ప్రభుత్వానికి చెందిందని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో హెచ్చరిక బోర్డులు పెట్టాం. ప్రభుత్వ భూమిలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటారా?. చంద్రబాబు లెజెండరీ అని రోజూ సొల్లు కబుర్లు చెబుతారు. భూ కబ్జాలు చేయడమేనా మీ లెజెండరీ. ఏబీఎన్, టీవీ-5, ఈనాడులకు భూ దోపిడీ కనిపించడం లేదా?. భూ కబ్జాపై నోరూ విప్పాల్సిన బాధ్యత పవన్ కల్యాణ్‌కు ఉంది. విశాఖలో ఉండి కూడా పవన్ గీతంపై ఎందుకు మాట్లాడలేదు?. గీతం భూ దోపిడీపై బీజేపీ, జనసేన మాట్లాడాలి. అవసరమైతే గీతం భూకబ్జా భూములను పరిశీలించడానికి వైఎస్ జగన్‌ను పిలుస్తాము. చంద్రబాబు భూ దోపిడీపై ప్రజలు ఆలోచన చేయాలి. భూ దోపిడీని రేపు కౌన్సిల్‌లో అడ్డుకుంటాం అని హెచ్చరించారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..'గీతం సంస్థకు భూమి కట్టబెట్టడంలో ప్రభుత్వం బరితెగించింది. భూములను ధారాదత్తం చేస్తే అడిగే వారు లేరని ఈ ప్రభుత్వం అనుకుంటుంది. మా ప్రభుత్వం టూరిజం భవనాలు కడితే తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పుడు గీతం సంస్థకు 55 ఎకరాలు కట్టబెడుతుంది ప్రభుత్వం. గీతం భూ కబ్జాపై పవన్ కళ్యాణ్ స్టాండ్ ఏమిటి?. గతంలో ఇక్కడికి వచ్చి ఊగిపోయిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు?. పవన్ కళ్యాణ్ స్టాండ్ ఏమిటో ప్రజలకు చెప్పాలి. చంద్రబాబు ఏం తప్పు చేసినా మాట్లాడకుండా ఉండటమే మీ స్టాండా పవన్?. తిరుమల లడ్డు విషయం ఇప్పుడు పవన్ ఎందుకు మాట్లాడటం లేదు.జీవీఎంసీ అజెండా నుంచి గీతం భూముల అంశం తీసేయ్యాలి. లేదంటే జీవీఎంసీ కౌన్సిల్ జరగనివ్వం. విశాఖలో భూ కేటాయింపులు దేశంలోనే పెద్ద స్కాం. గీతం సంస్థ కబ్జా చేసి కేటాయించమని అడుగుతుంది. ఈ కబ్జాను అంగీకరించిన రోజే ఎంపీ తన పదవికి రాజీనామా చేయాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటే రచ్చ చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు టైటిలింగ్ యాక్ట్ నడుస్తోంది. ఎంపీ భరత్ మీద కేసు పెట్టాలి. ఈ ప్రాంతంలో ఉన్న భూములను కాపాడే బాధ్యత మేము తీసుకుంటాం అని వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ..'రుషికొండ ప్రభుత్వ భవనాలపై తప్పుడు ప్రచారం చేశారు. గీతం కబ్జాపై ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. వేల కోట్లు విలువైన భూమి కబ్జా చేయడం ఎంతవరకు సమంజసం. గీతంలో డబ్బున్న వారు చదువుతారని ఎంపీ చెప్పారు. చంద్రబాబు రాజ్యంలో కబ్జా చేసిన వాడిదే భూమి అని చట్టం ఏమైనా చేశారా?. కూటమి జమానాలో భూ కబ్జాలపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. గీతం కబ్జాపై కూటమి నేతలకు బాధ్యత లేదా?. ఈ భూమిని కాపాడేందుకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుంది' అని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు దేశంలో విమానయానం కొద్దిమందికే పరిమితం కాగా.. నేడు భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా ఎదిగిందని చెప్పారు. విమాన తయారీ, పైలట్ శిక్షణ, అడ్వాన్స్ ఎయిర్ మొబిలిటీ, విమాన లీజింగ్ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని.. వీటిని పరిశ్రమల అధిపతులు, పెట్టుబడిదారులు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. మొత్తానికి భారత విమానయాన రంగానికి కోపైలట్‌గా ఉండాలని చెప్పారు. రాబోయే కాలంలో విమాన ప్రయాణాలకు డిమాండ్ భారీగా పెరిగి పెట్టుబడులకు విస్తృత అవకాశాలు దొరుకుతాయన్నారు. బుధవారం హైదరాబాద్? బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభమైన 'వింగ్స్ ఇండియా--2026' కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మోదీ ప్రసంగించారు.

# 'జల్ జంగిల్ జమీన్' స్ఫూర్తితో అరకును అభివృద్ధి చేస్తాం

మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడారు. 'జల్ జంగిల్ జమీన్' స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని పేర్కొన్నారు.స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా రూ.29.88 కోట్లతో బొర్రా గుహలన్ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రెయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అరకును అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్ ఆధునికీకరణ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అరకు హరిత యాత్రి నివాస్‌లో గదుల సంఖ్యను పెంచామని తెలిపారు. 40 నుంచి 60కి, మయూరి రిసార్ట్‌లో 65 నుంచి 98కి, తైడ జంగిల్ బెల్స్‌లో 13 నుంచి 26కు గదుల సంఖ్యను పెంచామని స్పష్టం చేశారు.అరకు, పాడేరు, లంబసింగిలో 60 హోమ్ స్టేలను గుర్తించినట్లు తెలిపారు. స్థానికంగా జీవనోపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసి గిరిజన రైతులకు మరింత లాభం చేకూర్చేలా 'కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్స్' ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికీ ఒక పర్యాటక ఉపాధి లక్ష్యంతో రాబోయే పదేళ్లలో ప్రతి ఇంట్లో కనీసం ఒకరికి పర్యాటక రంగంలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.అరకు కాఫీ తోటల ను పర్యాటకంతో అనుసంధానం చేసి గిరిజన రైతులకు మరింత లాభం చేకూర్చేలా 'కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్స్' ఏర్పాటు చేస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు.గుమ్మిడి సంధ్యారాణి తో కలిసి అరకు ఉత్సవ్ -2026లో ఆయన పాల్గొన్నారు. "ప్రతి కుటుంబానికి ఒక పర్యాటక ఉపాధి" లక్ష్యంతో రాబోయే పదేళ్లలో ప్రతి ఇంట్లో కనీసం ఒకరికి పర్యాటక రంగంలో ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. అరకు ఉత్సవం మన సంస్కృతిని కాపాడుతూ, మన ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని నమ్ముతున్నామని తెలిపారు. అరకు, పాడేరు, లంబసింగిలో 60 హోమ్ స్టేల గుర్తింపుతో పాటు స్థానిక జీవనోపాధి బలోపేతంకు చర్యలు తీసుకుంటామన్నారు. అరకు హరిత యాత్రి నివాస్‌లో 40 నుంచి 60కి, మయూరి రిసార్ట్‌లో 65 నుంచి 98కి, తైడ జంగిల్ బెల్స్‌లో 13 నుంచి 26కు గదుల సంఖ్యను పెంచామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఏపీ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ సంకల్పమని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. "జల్-జంగిల్-జమీన్" స్ఫూర్తితో అరకును పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని చెప్పారు. స్వదేశీ దర్శన్ 2.0ద్వారా రూ.29.88 కోట్లతో బొర్రా గుహలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్, సావనీర్ షాప్స్, ఈవీ బగ్గీలు, పర్యాటక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అరకును అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్‌ను ఆధునీకరిస్తామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఈసారి జాతరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రామప్పకు మొట్టమొదటి యునెస్కో గుర్తింపు వచ్చేలా మోదీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ నూతన కట్టడాలు చేపట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున అభినందిస్తున్నామని, ఇక్కడ ట్రైబల్ యూనివర్సిటీ వస్తే గిరిజన యువత అభివృద్ధికి మరింత దోహద పడతుందన్నాదని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులకు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ వినతి పత్రం సమర్పించారు.

# నిన్నటి వరకు రైతు కొడుకు నేడు... డిప్యూటీ తహసీల్దార్





**ఆత్మకూరు, జనవరి 29, (సీమకిరణం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని వడ్లరామపురం గ్రామానికి చెందిన సున్నంగల్లా చిన్నన్న ,సువార్తమ్మ ల రెండవ కుమారుడు సున్నంగల్లా రాజా చంద్ర, గ్రూప్ 2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపిక అయ్యాను. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు,అన్నయ్య రాజేశ్ గట్టి సహకారం వాళ్లే ఈ విజయం సాధించగలిగాను. అన్నయ్య సాఫ్టువేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆత్మకూరులోని , నలంద హై స్కూల్ లో పదవ తరగతి వరకు థెరీసా జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాను. కర్నూలులోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టచ్ పూర్తి చేశారు. చిన్నపటి నుండి చదువుల్లో చురుగ్గా ఉండి ప్రథమ స్థానాల్లో రాణించేవాడినీ. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న తపనతో 2021 నుండి సాధన చేశాను. ఈ విజయం అంత సులభంగా రాలేదు,మూడు సార్లు సివిల్స్ లో, రెండూ సార్లు గ్రూప్ 1 లో విఫలం వచ్చిన క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతర సాధన చేయడం వల్ల వచ్చింది. సాధారణ రైతు కుటుంబం నుండి వచ్చిన నేను డిప్యూటీ తహసీల్దార్ గా ఎంపిక అయినందుకు సంతోషంగా ఉందానారు

# సీఎం సహాయనిధి పేదలకు వరం









**డోన్ టౌన్, జనవరి 29,(సీమ కిరణం న్యూస్):**బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన మొత్తం రూ.10,14,500/- ( పది లక్షల పద్నాలుగు వేల అయిదు వందల రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన డోన్ ఎమ్మెల్యేకోట్లజయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుంది. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్యాపిలి మండలం లో వైసిపి కి షాక్

### ఎమ్మెల్యే కోట్ల సమక్షంలో

### 50 కుటుంబాలు టిడిపిలో చేరిక





**ప్యాపిలి జనవరి 29 (సీమ కిరణం న్యూస్ ):** ప్యాపిలి మండల పరిధిలో ని ఎస్. రంగాపురం గ్రామం లో వైసిపి పార్టీ కి చెందిన 50 కుటుంబాలు గురువారం ఎర్రగుంట్ల పల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు బత్తుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో డోన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ దంపతుల సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వైసిపి పార్టీ ఒక మునిగిపోయిన నావా అని , ఆ పార్టీ ఇక అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన మాజీ సీఎం జగన్ ను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని,ఇది జస్ట్ శాంపిల్ మాత్రమేనని ముందుంది ముసళ్ళ పండగ అని అన్నారు. పార్టీలో చేరిన వార్డ్ మెంబర్ మరమేసి, వరస్వామి,మరమేసి వసంతు, మన్నెపు నాగరాజు,దేవగుంట వెంకటేష్,బండమీది హరికృష్ణ,మరమేసి మల్లికార్జున,దేవగిరి శ్రీను,దేవగిరి వెంకట్రాముడు తదితరులు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం లో, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి డోన్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

# నేతన్నల సంక్షేమానికి అండగా కూటమి ప్రభుత్వం

### ఏప్రిల్ 1 నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ నేతన్నల మోములో చిరునవ్వు

### నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ధి

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**చీరాల, జనవరి:29,(సీమకిరణం న్యూస్) :** రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల సంక్షేమా నికి పెద్ద పీట వేస్తూ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని,రాష్ట్రంలో చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బాపట్ల జిల్లా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చేనేత రంగాన్ని ఆదుకునే దిశగా ఏప్రిల్ 1 నుంచి మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పథకం కింద హ్యాండ్లూమ్ (చేనేత మగ్గం)లకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ (మర మగ్గాలు)లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది నేతన్నల కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకురనుందన్నారు విద్యుత్ చార్జీలు భారంగా మారడంతో గత కొన్నేళ్లుగా చేనేత రంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఆ పరిస్థితిని మార్చి, నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏడాదికి సుమారు రూ.85 కోట్ల మేర ఆర్థిక భారం పడినా, నేతన్నల భవిష్యత్తు దృష్ట్యా ఆ భారాన్ని భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా, నేతన్నలకు సామాజిక భద్రత కల్పించే దిశగా 50 ఏళ్ల వయసు నుంచే నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేలా తీసుకున్న ఈ నిర్ణయం చేనేత రంగానికి నూతన ఉత్సాహం తీసుకువస్తుందన్నారు. రానున్న రోజుల్లో కూడా చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.కుల మతాలకు, పార్టీలకు అతీతంగ ప్రతి ఒక్కరుకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని

# సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం ప్రమాదకరం



### తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, సరైన పత్రాలు కలిగి ఉండాలి

### 18 సం "లోపు వారు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్ ప్రసన్న కుమారి



**బాపట్ల, జనవరి 29 :(సీమకిరణం న్యూస్) :** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే నే ప్రమాదాల నివారణ సాధ్యమౌతుందని మోటారు వాహనముల తనిఖీ అధికారిణి ఎన్ ప్రసన్న కుమారి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు రహదారి నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని అన్నారు. యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, భద్రతా నియమాలు పాటించక పోవడమే దీనికి కారణమని తెలిపారు. విద్యార్థులు ప్రమాదాల బారిన పడితే మంచి భవిష్యత్తు ను కోల్పోతారని, ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. 18 సంవత్సరాలు నిండినవారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం మంచిది కాదని, తప్పనిసరిగా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం ప్రమాదకరమని విద్యార్థులకు తెలిపారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ ఎ నరేంద్ర కుమార్ ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి కిషోర్ బాబు, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి నిరంజన్ బాబు మరియు ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వక కలిసిన ఎమ్మెల్యే కోట్ల








**డోన్ టౌన్, జనవరి 29,(సీమ కిరణం న్యూస్):** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియని డోన్ ఎమ్మెల్యేకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు సంబంధించిన మౌలిక వసతులపై సవివరంగా చర్చించారు. డోన్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన రోడ్ల అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా వ్యవస్థ బలోపేతం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు పలు ప్రజావసరాల సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రభుత్వం అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు సమర్ధవంతంగా, పారదర్శకంగా వినియోగించబడేలా నిరంతర పర్యవేక్షణ చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే, ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడానికి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ , కొన్ని కీలక అభివృద్ధి పనులకు తక్షణమే మంజూరు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు

# గోవింద నామ స్మరణతో మారుమ్రోగిన వెల్దుర్తి వేంకటేశ్వర స్వామి ఆలయం







**వెల్దుర్తి , జనవరి 29, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి జర్నలిస్టు కాలనీలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మరియు అయ్యప్ప స్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పరుశరామ హెల్పింగ్ హాండ్స్ ,మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష గోవిందనామా పారాయణము, సంకీర్తన కార్యక్రమం గోవింద నామ సంకీర్తనతో ఎంతో ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు ఆలయ కమిటీ శ్రీధర్ శర్మ ముందుగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గోవింద నామ సంకీర్తనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన వెంకటేశ్వర స్వామి భక్తులు మరియు కె.వి.ఆర్ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఏకల్ వెల్దుర్తి సంచ్ ఉపాధ్యాయులు పాల్గొని గోవింద నామ లక్ష జపము చేశారు. భాగవతోత్తముడు వెంగల్రెడ్డి విష్ణు సహస్రనామ పారాయణం చేశారు.ఈ సందర్భంగా పరుశరామ హెల్పింగ్ హ్యాండ్స్ శ్రీధర్ శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రులను దైవంలా చూసుకోవాలని వారిని పొరపాటున కూడా వృద్ధాశ్రమంలో చేర్చరాదని సనాతన ధర్మానికి ముఖ్యమైన నియమం తల్లిదండ్రులను దైవంలా చూసుకోవడమేనని తెలిపారు.హరి సింహ నాయుడు, వెల్దుర్తి కె.వి.ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ మధు,వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు గోపీనాథ్ నాయుడు, వైద్యం రామానాయుడు, జిల్లె బుడకల జనార్ధన్, ఏకల్ సంచ్ ప్రముఖ్ సత్యం, సుధాకర్, చెంచయ్య స్వామి, ఆటో రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. దేవుని మీద ధ్యాసను పెంచుకోవాలని గోవిందనామ సంకీర్తనం ద్వారా అనేక కష్టనష్టాలలో ఆ స్వామి దయతో వాటిని ఎదుర్కొనే మనోన్నిబ్బరం శక్తి వస్తుందని, కనుక యువకులు దురలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా దైవం మీద భక్తితో ఉండాలని వారు కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం లో వెంకటేశ్వర స్వామి దర్శనానికి కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులకు ముఖ్యంగా ఆధ్యాత్మిక గ్రంథాలు చదువుకునే అవకాశం కల్పించేలా పెద్దలు నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోను ఆలయ చైర్మన్ను ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర స్వామి భక్తులందరూ వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# మంత్రి కొల్లు రవీంద్ర ను మర్యాద పూర్వకంగా కలిసిన చీరాల ఎమ్మెల్యే కొండయ్య

### అభివృద్ధి పనులపై మంత్రి తో చర్చించిన ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల, జనవరి:29,(సీమకిరణం న్యూస్) :** కూటమి ప్రభుత్వం నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పరిధిలో ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి సమానప్రాధాన్యత కల్పిస్తూ ఉందని అన్నారు. బాపట్ల జిల్లా చీరాల ఎమ్మెల్యే కొండయ్య రాష్ట్ర గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రము లో ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, ప్రజల సంక్షేమాన్ని మరచిపోయారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతి కాలంలోనే అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర ను ఎమ్మెల్యే కొండయ్య విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గపరిధిలో అనేక అభివృద్ధి విషయాలు పై చర్చినట్లు తెలిపారు.

# యాపదిన్నె గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల









**డోన్ టౌన్, జనవరి 29,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండలంలోని యాపదిన్నె గ్రామంలో గురువారంఈ రోజు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలతో ముఖాముఖీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై, వారి సమస్యలు, అవసరాలు, అభివృద్ధికి సంబంధించిన సూచనలను శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామం మౌలిక సదుపాయాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా ప్రభుత్వం కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. యాపదిన్నె గ్రామంలో రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం,నూతన పెన్షన్, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ప్రస్తావించిన సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలతో నిత్యం సంపర్కంలో ఉండి గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పేద ప్రజలకు ఆరోగ్య వరప్రధాయిని సిఎం సహాయనిధి

### రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ- 1,32,431/- చెక్కులు అందచేత

### ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానిక కూటమి ప్రభుత్వం పెద్ద పీట

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**పర్చూరు, జనవరి:29,(సీమకిరణం న్యూస్) :** పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ తీవ్ర అనారోగ్యం తో బాధపడే వారికి మెరుగైన వైద్య చికిత్స కొరకు కార్పొరేట్ హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పం తో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించి ఆరోగ్య రక్షణకు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ప్రజలకు ఆరోగ్య వరప్రధాయిని గా నిలుస్తుందని అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిపార్సు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ పరిధిలోని కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామానికి చెందిన ముళ్ల మున్నీ కి రూ 83,112/- మరియు పర్చూరు మండలం అన్నంబోట్లవారి పాలెం గ్రామానికి కు చెందిన బిరుదు రాహేలు కు రూ 49,319 /-చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు సారద్యంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, తీవ్రమైన అనారోగ్యం తో బాధపడేవారికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం వివిధ ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వాటిని విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని వారి సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గం పరిధిలో ని రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సి ఎం సహాయానిధిని అందించి వారి ఆరోగ్య రక్షణకు భరోసాగా నిలిచామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ మరియు స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లెప్రసీ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలి

### కుష్టు వ్యాధి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి



**కర్నూలు ప్రతినిధి జనవరి 29 ,(సీమకిరణం న్యూస్) :** జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా "స్పర్శ" లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో "స్పర్శ" లెప్రసీ అవగాహన కార్యక్రమం సంబంధించిన కరపత్రాన్ని సంబంధిత వైద్యాధికారులతో కలిసి కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కుష్టు వ్యాధిగ్రస్తులకు మహాత్మా గాంధీ చేసిన సేవలకు గౌరవ సూచకంగా ఆయన వర్ధంతి అయిన జనవరి 30 ను ప్రతి సంవత్సరం "యాంటి లెప్రసీ డే"గా నిర్వహించబడుతున్నదని తెలిపారు. గురువారం అన్ని ఆరోగ్య సంస్థల్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సంవత్సరం "వివక్షతను అంతం చేయడం - గౌరవాన్ని కాపాడుదాం " అని థీమ్ తో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13, వరకు 15 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా "స్పర్శ" లెప్రసీ అవగాహన ప్రచార వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాలు, వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆదేశించారు. కుష్టు వ్యాధిపై ఉన్న అపోహలు, వివక్షతను తొలగిస్తూ బాధితులకు గౌరవభావంతో సేవలు అందించాలని, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి చికిత్స అందించడం ద్వారా నిర్మూలన సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. భాస్కర్, (డిఎన్ఎంఒ) డా. జి. మల్లికార్జున రెడ్డి, (డిసిఎచ్ఎస్) డా. జఫ్రులా, (డీపీఎంస్) టి. చంద్రశేఖర్ రెడ్డి, వై. సుబ్రహ్మణ్యం తదితర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలూ బంగారం ఆభరణాలు వేసుకుని ప్రయాణాలు చేస్తున్నారా

### ప్రయాణాల వేళ మహిళలూ జాగ్రత్త గా ఉండాలి

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్






**కర్నూల్ ప్రతినిధి జనవరి 29 (సీమకిరణం న్యూస్) :** బస్సు లు ఎక్కే హాడావుడిలో , దిగుతున్న క్రమంలో కేటుగాళ్ళు దొంగతనాలకు పాల్పడతారు ... జాగ్రత్త. మహిళలూ బంగారం ఆభరణాలు వేసుకుని ప్రయాణాలు చేస్తున్నారా, అయితే ప్రయాణాల వేళ మహిళలూ జాగ్రత్త గా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బస్టాండ్లలో బస్సులలో సీటు కొరకు హాడావుడిలో ఎక్కేటప్పుడు రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల ఇదే అదునుగా చూసుకుని కేటుగాళ్ళు దొంగతనాలకు పాల్పడుతుంటారని మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. కేటు గాళ్ళు కూడా టికెట్ బుక్ చేసుకుని మీతో కలిసి ప్రయాణం చేసే విధంగా ఉంటూ మీరు ఎక్కిన బస్సులోనే ఉంటారన్నారు. ఎవరిని అయితే, టార్గెట్ చేస్తారో వారి ప్రతి కదలికలను గమనిస్తూనే ఉంటారన్నారు. ఇక టైం చూసి బ్యాగ్ లేదా ఏకంగా మెడలో నుంచో బంగారాన్ని కొట్టేస్తారన్నారు. ముఖ్యంగా చుట్టుపక్కల గమనిస్తూ అప్రమత్తంగా ఉండటం అవసరమన్నారు. కర్నూల్ ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

ప్రయాణం చేసేటప్పుడు వీలైనంత వరకు బంగారు ఆభరణాలు ధరించకపోవడం ఉత్తమమం. ఆర్టీసి బస్సులలో సీట్ల కొరకు హాడావుడిలో ఎక్కెటప్పుడు తోపులాటాలో ఆభరణాలను దొంగలిస్తారు. చుట్టుప్రక్కల వారిని గమనించండి. అపరిచితులను నమ్మి, కొద్దిగా బ్యాగు, లగేజిలను చూస్తూ ఉండండి అని వెళ్ళకండి. ప్రయాణాలలో తెలియని వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలను తీసుకోకూడదు. తెలియని వ్యక్తులు పరిచయం పెంచుకుని బాగా మాట్లాడినా నమ్మకండి. రైళ్లు, బస్సు ప్రయాణంలో మహిళలు కిటికీల వద్ద కూర్చోకండి. ఒక వేళ కిటికీ వద్ద కూర్చున్నా మహిళలు తమ మెడలోని బంగారు ఆభరణాలను స్కార్ఫ్ లేదా చీరతో కప్పేయండి. చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చన్నారు. నేరాల నివారణకు, అసాంఘిక శక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించడం ద్వారా సహకరించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు , జిల్లా ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎక్కడైనా అనుమానితులు కన్పిస్తే , అత్యవసర సమయంలో వెంటనే డయల్ 112 కు గాని , డయల్ 100 కు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బంగారం ధరలు పెరగడంతో చోరీలకు అవకాశం ఇవ్వకుండా మహిళలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

### వంద శాతం అటెండెన్స్ నమోదు చేయాలి

### ప్రజల్లో మంచి పేరు వచ్చేలా పని చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి






**కర్నూలు కలెక్టరేట్ జనవరి 29 (సీమకిరణం న్యూస్) :** సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి హెచ్చరించారు. జిల్లాలో భూ సర్వే విభాగం పనితీరులో మరింత పారదర్శకత, బాధ్యత మరియు ప్రజల నమ్మకం పెంపొందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సర్వే డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఎఫ్ పి ఓ ఎల్ ఆర్, రీ సర్వే, ఐవిఆర్ఎస్ కాల్స్, సర్వే కు సంబంధించిన అంశాలపై విలేజ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వేయర్ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకటో, రెండో దరఖాస్తులు వస్తే అవి కూడా చేయలేరా అని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వకుండా ఫీల్డ్ కు ఎలా వెళతారు అని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం సర్వే చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వేయర్ల మీద చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. రీ సర్వేలో డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల్లో మంచి పేరు వచ్చేలా పని చేయాలని సూచించారు. విలేజ్ సర్వేయర్లు అటెండెన్స్ వేయడం లేదని, ప్రతిరోజూ విధులకు హాజరైనట్లు వంద శాతం హాజరు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. హాజరు నమోదు చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సర్వేయర్లు తహసీల్దార్ కు రిపోర్ట్ చేయాలని, రెవెన్యూ శాఖతో సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే విభాగం పనితీరులో స్పష్టమైన మార్పు రావాలని, సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా టాప్--5 ర్యాంకులో నిలిచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పబ్లిక్ పాజిటివ్ పర్ఫార్మెన్స్ సూచికల్లో జిల్లా మంచి స్థానాల్లో నిలవాలంటే ప్రతి ఉద్యోగి నిజాయితీగా, నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సర్వే కు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. సమావేశంలో జిల్లా సర్వే అధికారి ముని కన్నన్, ఆర్డీవో సందీప్ కుమార్, సంబంధిత అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం


### సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

### సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో, సమయపాలనతో విధులు నిర్వర్తించాలి

### పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్

### సచివాలయ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు





**వెల్దుర్తి , జనవరి 29, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని సచివాలయం--2, సచివాలయం--3లను పంచాయతీ ఈవో లక్ష్మీనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్‌లను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదైన వివరాలు సరిగా లేకపోవడంపై ఈవో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా డ్యూటీలకు హాజరవుతుండటం, డ్యూటీకి వచ్చి సంతకం చేసి వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లిపోవడం సరికాదని హెచ్చరించారు. సచివాలయానికి వచ్చిన ప్రజలు ఉద్యోగులను అడిగితే "ఫీల్డ్‌కు వెళ్లాం... కాసేపట్లో వస్తాం" అంటూ అబద్ధాలు చెప్పడం, ప్రజలను పట్టించుకోకుండా "ఇప్పుడు రా... అప్పుడు రా" అంటూ తిప్పుకుంటున్నారని స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న విషయాన్ని ఈవో లక్ష్మీనాథ్ తెలిపారు. ఇకనైనా సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో, సమయపాలనతో విధులు నిర్వర్తించాలనీ, లేనిపక్షంలో సంబంధిత సిబ్బందిపై మెమోలు జారీ చేసి, ఆరోజు జీతం ఉపసంహరించడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఈవో స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు.

# ఆశావర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### లేబర్ కోడ్స్ రద్దుచేసి కనీసవేతనం రూ. 26,000/-కు పెంచాలి

### కేంద్ర కార్మికసంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె

### డిఎంహెచ్ఓ విజయమ్మ కి సమ్మె నోటీసు అందజేసిన యూనియన్ నాయకులు

### సిఐటియు, ఆశ వర్కర్స్ జిల్లా నాయకులు శరత్ బాబు, కోటేశ్వరమ్మ



**బాపట్ల, జనవరి:29,(సీమకిరణం న్యూస్) :** కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కార్మికుల హక్కులను పరిరక్షించాలని, ఆశ వర్కర్స్ ను పర్మనెంట్ ఉద్యోగులు గా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమేండ్ చేశారు.గత 20 సం"లుగా ప్రజలకు ఆశావర్కర్లు ఆరోగ్యసేవలు అందిస్తున్నారని,ప్రభుత్వం వీరిసేవలను గుర్తించి కనీసవేతనం రూ- 26,000/- కు పెంచాలని,అన్ని రకాల సెలవులు ,దహన సంస్కారాల ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలని బాపట్ల ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం కోటేశ్వరమ్మ ప్రభుత్వాన్ని డిమేండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్స్ సిబ్బంది నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని,ఆశ సిబ్బంది కి సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలని,ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని నిలుపుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని,ప్రజా సంపదను కాపాడాల్సిన ప్రభుత్వాలు ప్రవేటు వ్యక్తులకు కారు చవుకగా దారదత్తం చేసే ప్రయత్నాలు విరమించు కోవాలని, 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, ఎఎన్ఎం,జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశా వర్కర్స్ ను పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి డిమేండ్ చేశారు. ఆశ వర్కర్స్ యొక్క డిమాండ్స్ తో ఫిబ్రవరి 12వ తారీకున జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను ఆశా వర్కర్లందరూ జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి కే శరత్ బాబు,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వావ్!! సూపర్ పోలీస్ తప్పిపోయిన బాలుడ్ని గంటలో పట్టుకున్న ఏఎస్ పేట ఎస్సై సైదులు



**నెల్లూరు, ఆత్మకూరు ఏఎస్ పేట జనవరి 29(సీమ కిరణం న్యూస్) :** ఏఎస్ పేట దర్గాకు కడప నుండి అల్లా బక్షు, షమీం అనే ఓ కుటుంబం దర్శనానికి రాగా. మతిస్థిమితం సరిగా లేని వారి పదేళ్ల మన్సూర్ అనే బాలుడు ఉదయం తప్పిపోవడంతో దర్గా సిబ్బంది సహకారంతో సాయంత్రం వరకు వెతికి బాలుడు కనిపించకపోవడంతో ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ సైదులు ను కలిసి తమ బాలుడు తప్పిపోయిన విషయం తెలిపారు.. వారి నుండి సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సైదులు వెంటనే తమ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి హోంగార్డు మస్తాన్ ను వెంటబెట్టుకొని ఏఎస్ పేట చుట్టూ వైపుల వేగంగా తిరిగి గ్రామ సమీపంలోని అనుముసముద్రం గ్రామం వద్ద బాలుడిని కనుగొని స్టేషన్ కు తీసుకువచ్చారు.. మన్సూర్ ను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.. చీకటి పడుతుందని తమ బాలుడి జడ కోసం ఆందోళన చెందుతున్న ఆ కుటుంబ సభ్యులు కేవలం గంటలోనే తమ అబ్బాయిని తమ దరికి చేర్చడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.. కన్నీటి పర్వతమవుతూ ఎస్సై గారి చేతులు పట్టుకొని కృతజ్ఞతలు తెలిపారు.. బాలుడ్ని వారికి అప్పగించి వారికి ధైర్యం చెప్పి బయట ప్రాంతానికి వచ్చినప్పుడు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా దర్గాకు దేవాలయాలకు జాతరలకు వచ్చినప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని సూచించారు... గంటలోపు బాలుడిని గుర్తించిన ఎస్సై సైదులు ను వారి పోలీస్ సిబ్బందిని బాలుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు..

# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

## నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు


# 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్‌ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

## వారాంతంలో కూడా భారీ నష్టాలు

# ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

### కరెన్సీ బలహీనత

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

### టాప్ 5 లాసింగ్ స్టాక్స్

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

### ఇక రంగాల వారీగా చూస్తే..

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

### ఒప్పందాలు..

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

# చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.



### వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్‌అండ్‌టీ చైర్మన్

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా



## స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు

## డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

### సిప్‌లు ఆకర్షణీయం

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

### ముమ్ముందు అనిశ్చిత పరిస్థితులే..

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

### 33 న్యూ ఫండ్ ఆఫర్స్

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

## అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు

## సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేట్లరైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.


### సెన్సెక్స్ 30 షేర్లలో..

టాటా స్టీల్, జొమాటో, ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది.

ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్‌ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.



# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు



## 2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ

## మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎసటీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్స్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

### సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల

కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

## నగదు లావాదేవీలను తగ్గించండి లేదంటే జేబుకు చిల్లే



దేశంలో ఇప్పటికీ డిజిటల్ లావాదేవీల కంటే నగదు లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. అందుకే ప్రజలను డిజిటల్ లావాదేవీల వైపు మళ్లించడానికి ఆదాయపన్ను శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్ద మొత్తంలో జరిగే నగదు లావాదేవీలపై ఆంక్షలు విధించింది. కొన్ని రకాల నగదు లావాదేవీలపై ఏకంగా 100 శాతం వరకు పెనాల్టీ విధించనున్నట్లు తెలిపింది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 269 సహా మరికొన్ని సెక్షన్ల కింద పరిమితికి మించి నగదు లావాదేవీలు చేస్తే నోటీసులతో పాటు పెనాల్టీ పడే అవకాశం ఉంది. ఇప్పుడు 2025-26 సంవత్సరానికి సంబంధించి జూలై 31లోగా ఆదాయపుపన్ను రిటర్న్ ఫైలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 100 శాతం వరకు పెనాల్టీ పడే అవకాశం ఉన్న నగదు లావాదేవీల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. లోన్‌లు, డిపాజిట్‌లు, అడ్వాన్స్‌లు ఇవ్వడం లాంటి వాటి కోసం రూ.20 వేల కంటే ఎక్కువ నగదును ట్రాన్స్‌ఫర్ చేయకూడదు. ఒకవేళ అలాచేస్తే సెక్షన్ 269 కింద అంతే మొత్తం పెనాల్టీ పడుతుంది.

2. బ్యాంకు నుంచి ఒకే రోజు రూ.2 లక్షలకు మించి నగదును తీసుకోవడానికి వీల్లేదు. సెక్షన్ 269 ప్రకారం రూ.2 లక్షలకు మించి నగదును తీసుకుంటే అంతే మొత్తంలో జరిమానా పడే ఛాన్స్ ఉంది.


3. లోన్లు, డిపాజిట్ల కింద తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించేటప్పుడు రూ.20 వేల వరకే నగదు రూపంలో చెల్లించవచ్చు. అంతకు మించి చేస్తే సెక్షన్ 269 ప్రకారం 100 శాతం పెనాల్టీ పడుతుంది.

4. వ్యాపారానికి సంబంధించిన నగదు లావాదేవీలను రూ.10 వేలకు మించి చేయకూడదు. రూ.10 వేలకు మించి నగదు లావాదేవీలు చేస్తే సెక్షన్ 40(3) ప్రకారం పెనాల్టీ పడే ఛాన్స్ ఉంది.

5. ఐటీ యాక్ట్?, సెక్షన్ 80%+% ప్రకారం రూ.2 వేలకు మించి నగదు రూపంలో విరాళాలను తీసుకోకూడదు. అలాచేస్తే ఐటీ రిటర్న్? క్లెయిమ్ చేసుకోలేరు. పైగా పెనాల్టీ కట్టాల్సి వస్తుంది.

## ఏఐజీ హాస్పిటల్స్ 800 కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్న సంస్థ**



ప్రముఖ ఆసుపత్రుల నిర్వహణ సంస్థ ఏఐజీ హాస్పిటల్స్ భారీ పెట్టుబడులకు సిద్ధమవుతున్నది. రూ.800 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టాన్ని కొనుగోలు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆంకాలజీ సెంటర్లలో ఇది మూడోది కావడం విశేషం. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఇది తొలుతది. క్యాన్సర్ అడ్వాన్స్ థెరపీ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏఐజీ..ఐబీఏ నుండి అధునాతన ప్రొటాన్ బీమ్ థెరపీలో క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఇందుకోసం బెల్జియం కేంద్రంగా కార్యకలాపాలు అందిస్తున్న ఐబీఏతో జట్టుకట్టింది. ప్రొటాన్ బీమ్ థెరపీ అనేది రేడియోషన్ థెరపీలో అత్యంత ఖచ్చితమైన సమాచారం ఇవ్వనున్నది. ఇది అసాధారణమైన ఖచ్చితత్వంతో కణితులను లక్ష్యంగా చేసుకొని వైద్య సేవలు అందిస్తుంది. అలాగే చుట్టుపక్కలవున్న ఆరోగ్యకరమైన కణజాలాలకు హానిని గణనీయంగా తగ్గించడం ఈ థెరపీ ప్రత్యేకత. హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ కాంయపస్‌లోనే నెలకొల్పుతున్న ఈ సెంటర్ 300 పడకల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆంకాలజీ సెంటర్ త్వరలో అందుబాటులోకి రాబోతున్నది. ఏఐజీ హాస్పిటల్స్‌లో మేము చేసే ప్రతి పనిలోనూ రోగులను కేంద్ర బిందువుగా ఉంచడమే మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శణం. ప్రొటాన్ బీమ్ థెరపీ సిస్టమ్, ఐబీఏతో వ్యూహాత్మక భాగస్వామ్యంతో అత్యాధునిక సంరక్షనను అందించే మా లక్ష్యంలో ఒక పరివర్తనాత్మక ముందడుగును సూచిస్తాయి. ఇందుకోసం గచ్చిబౌలీ క్యాంపస్‌లో క్యాన్సర్ రోగులకోసం ప్రత్యేకంగా 300 పడకలతో ఆంకాలజీ సెంటర్‌ను నెలకొల్పబోతున్నాం.

## దూసుకుపోతున్న ఎల్‌ఐసీ

**2024లో 15 శాతం వృద్ధిని సాధించిన సంస్థ**




ప్రభుత్వరంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్‌ఐసీ) దూసుకుపోతున్నది. ప్రైవేట్ బీమా సంస్థల నుంచి పోటీ తీవ్రతరమైనప్పటికీ అధిక వృద్ధిని సాధిస్తున్నది. 2024 సంవత్సరంలో నూతన బిజినెస్ ప్రీమియం వసూళ్లలో ఎల్‌ఐసీ 14.64 శాతం వృద్ధిని సాధించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ విషయాన్ని వెల్లడించింది. బీమా రంగ ఇండస్ట్రీ 14.41 శాతం వృద్ధిని సాధించగా, ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు 14.55 శాతం వృద్ధి కనబరిచాయి. గడిచిన 12 నెలల్లో ఎల్‌ఐసీ రూ.2,33, 073.36 కోట్ల ప్రీమియం వసూళ్లు జరపగా, క్రితం ఏడాదిలో రూ.2,03,303 కోట్లుగా ఉన్నాయి. మొత్తంమీద లైఫ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ రూ.4,02,773.18 కోట్ల మేర ప్రీమియం కలెక్షన్లు జరిపాయి. దీంట్లో ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలు రూ.1,69,699.83 కోట్ల మేర ప్రీమియం వసూళ్లు చేశాయి. 2023లో వసూలు చేసిన రూ.1,48,323.21 కోట్లతో పోలిస్తే 14.41 శాతం అధికమని పేర్కొంది. దీంట్లో ఇండివిజ్యావల్ ప్రీమియం వసూళ్లలో ఎల్‌ఐసీ 4.92 శాతం వృద్ధిని సాధించింది. రూ.58, 486.69 కోట్ల నుంచి రూ.61,365.75 కోట్లకు పెరిగాయి. గడిచిన సంవత్సరంలో ఎల్‌ఐసీ 1.96 కోట్ల పాలసీలు, స్కీంలను జారీ చేసింది. అంతక్రితం ఏడాది విక్రయించిన 2.01 కోట్ల పాలసీలతో పోలిస్తే 2.72 శాతం తగ్గాయి.

## డీ-మార్ట్ లాభం 723 కోట్లు




డీ-మార్ట్ పేరుతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.723.54 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.690.41 కోట్ల కంటే ఇది 4.8 శాతం అధికమని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 17.68 శాతం ఎగబాకి రూ.15,972.55 కోట్లకు చేరుకున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.13,572.47 కోట్లుగా ఉన్నది. నిర్వహణ ఖర్చులు 18.52 శాతం ఎగబాకి రూ.15,001.64 కోట్లకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ నెవెల్లీ నోరోన్హా మాట్లాడుతూ..పలు ఎఫ్‌ఎంసీజీ విభాగ ఉత్పత్తులను తగ్గించడం. మెట్రో నగరాల్లో స్టోర్లు అధికమవడం వల్లనే ఆర్థిక ఫలితాలపై ప్రభావం చూపుతున్నదన్నారు. గత త్రైమాసికంలో ఆన్‌లైన్‌లో ఆర్డర్లు 21 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది.

# పారిశ్రామికం వెలవెల!

**పెట్టుబడిదారుల్లో గుబులు రేపుతున్న కక్షా రాజకీయాలు**



రాష్ట్రంలో కొద్దిరోజులుగా నెలకొన్ని ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు వైఖరితో పారిశ్రామికరంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్కచూపులు చూసే పరిస్థితి నెలకొన్నది. ఓ వైపు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఏపీలో భారీగా పారిశ్రామికవాడల అభివృద్ధి జరుగుతుండగా, మరోవైపు హైడ్రా వంటి కొత్తకొత్త వ్యవస్థలతో ప్రభుత్వమే ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేయడంతో రాష్ట్ర భవిష్యత్తుపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏ రాష్ట్రానికైనా పెట్టుబడులు రావాలంటే ముఖ్యంగా ప్రభుత్వంపై విశ్వాసం, నమ్మకం ఏర్పడాలి. ఆ తరువాత శాంతిభద్రతలు అదుపులో ఉండడం, సహృద్భావ వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మెరుగైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలు ప్రభావితం చేస్తాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక పరిస్థితులన్నీ తలకిందులయ్యాయి. పదేళ్లపాటు సజావుగా సాగిన పారిశ్రామిక రంగంలో ఓ విధమైన స్తబ్ధత నెలకొన్నది. ప్రభుత్వంలోని ప్రముఖుల ప్రతీకార రాజకీయాలకు పాల్పడటంతో అశాంతి నెలకొన్నది. విపక్ష నేతలే లక్ష్యంగా రోజుకో అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి విచారణలు, దర్యాప్తులు చేపట్టడంతో అలజడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు అక్రమ నిర్మాణాల పేరుతో చేపట్టిన కూల్చివేతల కార్యక్రమం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. పేదల గుడిసెలతోపాటు భారీ భవంతులను కూడా నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంతో కొత్తగా ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు వెనక్కితగ్గుతుండగా, అన్నీ సవ్యంగా ఉన్న ఇళ్లకు సంబంధించిన యజమానులు కూడా భయాందోళనలకు గురవుతున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ తదితర రంగాలకు ఎంతో ప్రధానమైన సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. అప్పటి ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ప్రముఖ కంపెనీ కేన్స్ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటయ్యాక అది గుజరాత్‌కు మకాం మార్చడం గమనార్హం. ముఖ్యంగా గుజరాత్‌లో ఇప్పటికే పలు సెమీకండక్టర్ల కంపెనీలు కొలువుదీరి అక్కడి ఎకోసిస్టం అభివృద్ధి కావడం, మన రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలు పరిశ్రమకు అనుకూలంగా లేకపోవడంతో సెమీకండక్టర్ కంపెనీలు గుజరాత్‌కు క్యూ కడుతున్నాయి.

**ఎగరేసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్**

ఇదిలావుంటే, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో అభివృద్ధి వేగం పెరిగింది. ఇటీవల పరిశ్రమల శాఖ అధికారులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో 100 పారిశ్రామికవాడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఒక్కో ఇండస్ట్రియల్ పార్క్ 100 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని అధికారులకు స్పష్టంచేశారు. అంతేకాకుండా కొత్త ఓడరేవులు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలైన్ల అభివృద్ధి, ఇతర నగరాలతో రోడ్డు కనెక్టివిటీని పెంచేందుకు స్పష్టమైన కార్యప్రణాళికలు ప్రకటించారు. ముఖ్యంగా గతంలో ఏర్పాటుచేసిన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం 99 ఏళ్ల లీజుకు భూములను సరసమైన ధరలకు సమకూర్చడంతోపాటు అనేక విధాలుగా పన్నురాయితీలను ప్రకటించింది. దీంతో తెలంగాణకు వచ్చే పెట్టుబడులకు ఏపీకి తరలిపోతున్నాయి. ఏపీలో సుస్థిర ప్రభుత్వం, కేంద్రం సహకారం పుష్కలంగా ఉండటం, శాంతిభద్రతల సమస్య లేకపోవడంతో పెట్టుబడిదారులు అక్కడివైపు చూస్తున్నారని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం పెట్టుబడులకు అనుకూలంగా లేదని, కక్షపూరిత రాజకీయాలతో తమకు నష్టం జరుగుతున్నదని పెట్టుబడిదారులు భయపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ఒప్పందాల పేరుతో హడావుడి చేస్తున్నప్పటికీ వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదని, దీన్నిబట్టి రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకోవచ్చని వారు చెబుతున్నారు. కక్షపూరిత చర్యల వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పెట్టుబడి పెట్టేవారు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. మన పెట్టుబడి సురక్షితమేనా? ఇక్కడ పెట్టుబడి వల్ల మనకు లాభాలొస్తాయా? అనే విషయాలు వారు ఆలోచిస్తారు. కాబట్టి ప్రభుత్వాలు కక్ష రాజకీయాలు కాకుండా చట్టబద్ధమైన చర్యలు మాత్రమే చేపట్టాలి.

# ఒకే ఐటీఆర్ ఓ గేమ్ ఛేంజర్

# దంపతులకు సంయుక్త ఐటీ రిటర్న్




**కొత్త పన్ను విధానంలో కల్పించాలి**

**కేంద్రానికి ఐసీఏఐ బడ్జెట్ సూచన**

**మరికొన్ని కీలక ప్రతిపాదనలూ సిఫారసు**

మరో మూడు వారాల్లో కేంద్ర బడ్జెట్ రానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పద్దును ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) తమ ప్రీ-బడ్జెట్ మెమరాండంలో కేంద్ర ప్రభుత్వానికి ఓ సూచన చేసింది. నూతన పన్ను విధానంలో భార్యాభర్తలకు ఒకే ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను కలిసి దాఖలు చేసే అవకాశం కల్పించాలన్నదే ఆ సూచన. ఈ జాయింట్ ట్యాక్సేషన్ స్కీం కుటుంబాలకు లాభిస్తుందని, అంతేగాక పన్ను ఎగవేతలకూ చెక్ పెట్టినట్టవుతుందని పేర్కొన్నది. 'కొత్త పన్ను విధానంలో పెండ్లైన ట్యాక్స్ పేయర్ జంటలకు తమ భాగస్వామితో కలిసి సంయుక్త ఐటీఆర్ దాఖలును ఎంచుకొనే వీలు కల్పించాలి. అలాగే వేర్వేరుగా ఐటీఆర్‌లను దాఖలు చేసే అవకాశం కూడా ఇవ్వాలి' అని ఐసీఏఐ సూచించింది. ఏది ఎంచుకుంటారో ట్యాక్స్ పేయర్స్‌కే వదిలేయాలన్నది.

**ఇప్పటిదాకా..**

ఐటీఆర్ దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలను ఎంచుకొనే వెసులుబాటు ఉన్నది. కొత్త పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎటువంటి పన్నులూ చెల్లించనక్కర్లేదన్న విషయం తెలిసిందే. అయితే ఈ జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు దాన్ని రెట్టింపు చేయాలని, పన్ను మినహాయింపును రూ.6 లక్షలకు పెంచాలని ఐసీఏఐ సూచించింది. ఇక పాత పన్ను విధానంలో వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలదాకా పన్ను మినహాయింపున్నది. ఈ క్రమంలోనే జాయింట్ ఐటీఆర్ ప్రతిపాదనను ఐసీఏఐ తీసుకురాగా, జీవన వ్యయాలు పెరిగినందున పన్ను మినహాయింపును కూడా పెంచాల్సిన అవసరం ఉందని గుర్తుచేస్తున్నది. దీంతో ఇప్పుడిది సోషల్ మీడియాలో ట్రెండింగ్ ఉన్నది.

**ఇదీ సంగతి..**

నిజానికి దంపతులకు జాయింట్ ట్యాక్సేషన్ అనేది కొత్తదేమీ కాదు. ఆయా అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్నదే. అమెరికా, బ్రిటన్‌లలో భార్యాభర్తలు సంయుక్తంగా ఆదాయ పన్ను రిటర్నును దాఖలు చేసే వీలున్నది. దీనివల్ల విడివిడిగా ఐటీఆర్‌లను దాఖలు చేస్తున్నవారితో పోల్చితే పన్ను మినహాయింపు, పన్ను శ్లాబులు పెరుగుతుండటంతో చాలామంది జాయింట్ ఐటీఆర్‌లనే ఎంచుకొని పన్ను భారాన్ని తగ్గించుకుంటున్నారు. ఈ క్రమంలో భారత్‌లోనూ దంపతులకు జాయింట్ ఐటీఆర్ దాఖలుకు అవకాశమిస్తే కుటుంబాలపై పన్ను భారం తగ్గి, ఆర్థికంగా కొంత ఊరట లభిస్తుందని, గృహస్తులకు మేలు జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకూ జరుగుతుందని ఐసీఏఐ అభిప్రాయపడుతున్నది.

**పన్ను రేట్లు తగ్గాలి: అసోచామ్**

రాబోయే బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లను తగ్గించడంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తప్పక దృష్టి సారించాలని అసోచామ్ తమ ముందస్తు బడ్జెట్ నివేదికలో అభిప్రాయపడింది. కార్పొరేట్ పన్ను రేట్లు ఇతర దేశాలతో పోల్చితే పోటీగానే ఉన్నాయన్న ఈ వ్యాపార, పారిశ్రామిక సంఘం.. వ్యక్తిగత ఆదాయ పన్ను రేట్లు మాత్రం తగ్గాల్సిన అవసరం ఉందని గట్టిగా పేర్కొనడం గమనార్హం. గరిష్ఠంగా హాంకాంగ్‌లో 15 శాతం, శ్రీలంకలో 18 శాతం, సింగపూర్‌లో 22 శాతం, బంగ్లాదేశ్‌లో 25 శాతంగా ఉన్నాయని గుర్తుచేసింది.

**ఐసీఏఐ సూచనలివే..**

జాయింట్ ఐటీఆర్ ట్యాక్స్ పేయర్స్‌కు వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపుంటే పన్ను మినహాయింపు.

సర్‌చార్జ్ వర్తింపు పరిమితి రూ.50 లక్షల నుంచి రూ.కోటికి పెంపు.

వార్షిక ఆదాయం కోటి-రూ.2 కోట్ల మధ్య ఉంటే సర్‌చార్జ్ 10%.

రూ.2-4 కోట్ల మధ్య ఉంటే 15%.

రూ.4 కోట్లు దాటితే సర్‌చార్జ్ 25%.

ఉద్యోగులైతే భార్యాభర్తలిరువురికీ స్టాండర్డ్ డిడక్షన్‌ను వర్తింపజేయాలి.

ప్రతిపాదిత ట్యాక్స్ శ్లాబులు

జాయింట్ ఐటీఆర్‌లను దాఖలు చేసే పన్ను చెల్లింపుదారులకు వర్తించే ట్యాక్స్ శ్లాబులనూ ఐసీఏఐ సూచించింది.

**రూ.6 లక్షలదాకా పన్ను ఉండదు**

**రూ.6-14 లక్షల వరకు 5%**

**రూ.14-20 లక్షల వరకు 10%**

**రూ.20-24 లక్షల వరకు 15%**

**రూ.24-30 లక్షల వరకు 20%**

**రూ.30 లక్షలపైన 30%**

# స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

# ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే

బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? నూతన సంవత్సరంలో బంగారం రేట్లు కాస్త స్థిరంగానే కొనసాగుతున్నాయి. గురువారంతో పోల్చుకుంటే ఈ రోజు (డిసెంబర్ 11న) బంగారం ధరల్లో స్వల్పంగా పెరుగుదల నమోదైంది. ఈ నేపథ్యంలో నేడు (డిసెంబర్ 11న) ఉదయం 7.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 79, 630 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 72, 860గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 79, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 010కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 72, 680కి చేరింది. వెండి ధర మాత్రం పెరిగింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)



హైదరాబాద్‌లో రూ. 79, 480, రూ. 72, 860
విజయవాడలో రూ. 79, 480, రూ. 72, 860
ఢిల్లీలో రూ. 79, 630, రూ. 73, 010
ముంబైలో రూ. 79, 480, రూ. 72, 860
వడోదరలో రూ. 79, 530, రూ. 72, 910
కోల్‌కతాలో రూ. 79, 480, రూ. 72, 860
చెన్నైలో రూ. 79, 480, రూ. 72, 860
బెంగళూరులో రూ. 79, 480, రూ. 72, 860
కేరళలో రూ. 79, 480, రూ. 72, 860
పుణెలో రూ. 79, 480, రూ. 72, 860

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 1, 01, 100
విజయవాడలో రూ. 1, 01, 100
ఢిల్లీలో రూ. 93, 600
చెన్నైలో రూ. 1, 01, 100
కోల్‌కతాలో రూ. 93, 600
కేరళలో రూ. 1, 01, 100
ముంబైలో రూ. 93, 600
బెంగళూరులో రూ. 93, 600
వడోదరలో రూ. 93, 600
అహ్మదాబాద్‌లో రూ. 93, 600





# మంగ్లీ కొత్త సాంగ్..

# ఎక్కడ చూసినా అదే వైబ్..

సింగర్ మంగ్లీ సాంగ్స్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలంగాణ ఫోక్ సాంగ్స్? తో పాపులర్ అయిన ఆమె.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తనదైన వాయిస్ తో వరుస అవకాశాలు దక్కించుకుంటున్న మంగ్లీ.. తెలంగాణకు పల్లె పాటలు, ఫోక్ గీతాలు పాడటంలో ఎక్స్పర్ట్ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. బతుకమ్మ నుంచి బోనాల పాటల వరకు మంగ్లీ పాడని పాట లేదని చెప్పాలి. ఆమె గాత్రానికి శ్రోతలు ఫిదా కావాల్సిందే. పక్కా ఫోక్ సాంగ్ అయినా.. సినిమా పాటలు అయిన తన వాయిస్ తో మెస్మరైజ్ చేయడం గ్యారెంటీ ఇప్పటివరకు అనేక చిత్రాల్లో సూపర్ హిట్ సాంగ్స్ ను మంగ్లీ తనదైన శైలిలో ఆలపించిన విషయం తెలిసిందే. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రైవేట్ సాంగ్స్ తో సందడి చేసే మంగ్లీ.. ఇప్పుడు మరో ఫోక్ సాంగ్ తో సందడి చేయనుంది. బాయిలోనే బల్లి పలికే అంటూ సాగనున్న పాటను మరో సింగర్ నాగవ్వతో కలిసి మంగ్లీ ఆలపించారు. అందుకు సంబంధించిన గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. మరికొద్ది రోజుల్లో ఫుల్ సాంగ్ విడుదల కానుంది. ఆ సాంగ్ గ్లింప్స్ ఇప్పుడు మామూలు రెస్పాన్స్ సొంతం చేసుకోవడం లేదని చెప్పాలి. ఇప్పటి వరకు యూట్యూబ్ లో 1.2 మిలియన్లకు పైగా వ్యూస్ సంపాదించుకుంది. యూట్యూబ్ ను షేక్ చేస్తున్న గ్లింప్స్.. ఎక్కడ చూసినా సందడి చేస్తూనే ఉంది. ఇన్ స్టాగ్రామ్ లో అయితే అనేక మంది ఆ గ్లింప్స్ కు రీల్స్ చేస్తూ పోస్ట్ చేస్తున్నారు. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. మొత్తానికి బాయిలోనే బల్లి పల్లికే పాట దూసుకుపోతోంది. ముఖ్యంగా సింగర్ మంగ్లీ పాట పాడితే ఆ హుషారు ఎలా ఉంటుందో తెలుసుగా.. ఫోక్ సాంగ్స్ లో హంగామా తెలసుగా.. ఇప్పుడు కూడా సాంగ్ విషయంలో అదే రిపీట్ అయింది. దానికి తోడు మంగ్లీ అదిరిపోయే స్టెప్పులు వేయడంతో.. మరింత ఆకట్టుకునే విధంగా మారింది. ఏదేమైనా ఫుల్ సాంగ్ వచ్చాక మాత్రం ఏ డీజేలో అయినా అదే ప్లే అవ్వడం పక్కా అనే చెప్పాలి. కమల్ ఇస్లావత్ రాసిన ఆ పాటను సురేష్ బొబ్బిలి హుషారెత్తించే ట్యూన్ తో కంపోజ్ చేశారు. శేఖర్ వైరస్ కొరియోగ్రఫీ బాధ్యతలు తీసుకోగా.. దాము రెడ్డి కోస్నం దర్శకుడిగా వ్యవహరించారు. మరి బాయిలోనే బల్లి పలికే కంప్లీట్ సాంగ్ ఎప్పుడు వస్తుందో.. ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

# ఫ్యాన్ మూమెంట్: జక్కన్నతో శృతి!

అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది.



ప్రతి ఒక్కరు ఎవరో ఒకరిని అభిమానిస్తూ ఉంటారు. అది సినిమా ఇండస్ట్రీలో అయినా సరే లేదా ఇతర రియల్ లైఫ్ లో అయినా సరే.. ఇక ఫ్యాన్స్ అనగానే ఎక్కువ గుర్తుకు వచ్చేది సినిమా ఇండస్ట్రీ వారికే. సినిమా ఇండస్ట్రీలో ఉండే ఎంతో మంది హీరో హీరోయిన్లకు,డైరెక్టర్లకు, సింగర్లకు అభిమానులు ఉంటారు. ఇకపోతే సెలబ్రిటీలకు అభిమానులు ఉండడమే కాదు ఆ సెలబ్రిటీలకు కూడా ఫేవరెట్ సెలబ్రిటీలు ఉంటారనడంలో సందేహం లేదు. అలా ఇప్పటికే ఇండస్ట్రీలో ఉండే ఎంతోమంది హీరోలు, హీరోయిన్లు తమ అభిమాన సెలబ్రిటీల గురించి చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అందులో భాగంగానే ఇప్పుడు శృతిహాసన్ కూడా తన ఫేవరెట్ సెలబ్రిటీతో ఫోటో దిగి మరీ షేర్ చేస్తూ.. ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ ఫోటోని షేర్ చేసుకుంది. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? విషయంలోకి వెళ్తే.. శృతిహాసన్ రీసెంట్ గా రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఎస్ఎస్ఎంబి 29 మూవీకి సంబంధించిన సంచారి అనే సాంగ్ ని పాడిన సంగతి మనకు తెలిసిందే. మహేష్ బాబు పాత్రని ఎలివేట్ చేస్తూ సంచారి అనే సాంగ్ ని మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి.. చైతన్య ప్రసాద్ తో అద్భుతంగా రాయించారు. ఈ అద్భుతమైన పాటకి శృతిహాసన్ తన గొంతుతో ప్రాణం పోసింది. అలా సైలెంట్ గా వచ్చిన సంచారి సాంగ్ సోషల్ మీడియాలో మెయిన్ మీడియాలో సంచలనం క్రియేట్ చేస్తోంది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే మహేష్ బాబు నటించిన మూవీలో పాట పాడి భాగమైన శృతిహాసన్ తాజాగా రాజమౌళితో ఉన్న ఫోటోలు షేర్ చేసుకొని ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ రాసుకొచ్చింది. అయితే రాజమౌళికి శృతిహాసన్ పెద్ద వీరాభిమానట. అలా ఆయన్ని కలవడంతో ఇది ఫ్యాన్ గర్ల్ మూమెంట్ అంటూ సోషల్ మీడియాలో ఈ ఫోటోని షేర్ చేసి తెగ సంబరపడిపోయింది. ప్రస్తుతం శృతిహాసన్ షేర్ చేసిన ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారడంతో చాలామంది శృతిహాసన్ ఈ పోస్ట్ పై కామెంట్లు పెడుతున్నారు.. అలా శృతిహాసన్ తన అభిమాన డైరెక్టర్ ని కలుసుకొని.. ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! శృతిహాసన్ హీరోయిన్ గానే కాకుండా గాయనిగా కూడా ఇండస్ట్రీకి తెలుసు. సినిమాల్లోకి గాయనిగా ఎంట్రీ ఇచ్చిన శృతిహాసన్ ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. ఒకప్పుడు వరుస ఫ్లాప్ లతో ఐరన్ లెగ్ హీరోయిన్ గా పేరు సంపాదించిన ఈ ముద్దుగుమ్మ.. గబ్బర్ సింగ్ మూవీతో స్టార్డం సంపాదించింది.ఆ తర్వాత వరుస సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో రాణిస్తున్న శృతిహాసన్.. చాలా రోజుల తర్వాత ఎస్ఎస్ఎంబి 29 మూవీ కోసం సంచారి అనే సాంగ్ పాడి మరొకసారి సింగర్ గా అవతారం ఎత్తింది. ఈ పాటకి అభిమానుల నుండి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు శృతిహాసన్ వాయిస్ ని పొగుడుతున్నారు. శృతిహాసన్ రీసెంట్ గానే రజనీకాంత్ నటించిన కూలీ మూవీలో కీ రోల్ పోషించింది.



అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు.
ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు.

అన్నీ నాకే తెలుసు..నాకు తెలియంది ఏం లేదు. ప్రపంచమే నన్ను చూసి నేర్చుకుంటుందని కొందరు అతి నమ్మకాన్ని ప్రదర్శిస్తుంటారు. తెలిసింది గోరంత అయినా కొండత తెలిసినట్లు అతిగా మాట్లాడుతుంటారు. తాజాగా అలాంటి వారిని ఉద్దేశించి బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. అన్నీ తెలుసని అనుకున్న రోజే తమకు అదే చివరి రోజు అవుతుందని అభిప్రాయపడింది. 'కొందరు తమని తప్పు అంటే ఎంత మాత్రం ఒప్పుకోరు. తామే రైట్ అని బుకాయిస్తారు? చేసిన పని తప్పు అని ఒప్పుకోవడానికి వాళ్లకి ఎంత మాత్రం మనసు రాదు. బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా? జీవితంలో ప్రతీ దశకు వర్తింపు: తప్పును స్వీకరించడంలో తప్పముంది? నేనెప్పుడు తప్పుడు, వైఫల్యాల గురించి భయపడను.తప్పులు చేయడం ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. చేసిన తప్పును మళ్లీ చేయకుండా జాగ్రత్త పడతాం. పిల్లలకు కూడా అంతే నడిచే వయసులో పిల్లలు చాలాసార్లు కింద పడతారు. అలా పడినప్పుడే మళ్లీ లేచి ఎంత బలంగా నడవగలం అన్నది వాళ్లకీ అర్థమవుతుంది. కింద పడ్డామని భయపడి పైకి లేవడం మానేయరుగా. ఆ క్షణానికి భయపడినా తగిలిన గాయం మానిన తర్వాత మళ్లీ లేచి నడక మొదలు పెడతారు. అందుకే జీవితంలో ప్రతీ దశకు, ప్రతీ వృత్తికి ఇది వర్తిస్తుందని నేను నమ్ముతాను. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. వారికెందుకో మనసు రాదు: కొన్నిసార్లు తప్పులు కూడా మంచి చేస్తాయన్నారు. 'ఈ విషయాన్ని అనుభవ పూర్వకంగానే తెలుసుకున్నాను. చాలా మంది ఫలానా పని చేసి తప్పు చేసామని ఆక్షణంలో బాధపడినా? తర్వాత అదే రైట్ అవుతుందన్నారు. 'నటిగా రకరకాల పరిశ్రమల్లో పని చేసాను. ఎంతో మంది భిన్నమైన వ్యక్తులను కలిసాను. అక్కడ సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలుసుకున్నాను. వాళ్ల దగ్గరకు వెళ్లి? అక్కడ నేనే కెరెక్ట్ అని మొండిగా మాట్లాడటం అన్నది మూర?త్వం అవుతుంది. కొందరు మనుషులు ఇదే తీరులో కనిపిస్తారు. చేసిన పని తప్పు అయినా? దాన్ని అంగీకరించడానికి మనసు మాదన్నారు. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! రేసులో ఇంకా వెనుకబడే: అలాంటి వారి విషయంలో చెప్పే ప్రయత్నం చేస్తాను. మారకపోతే వారి ఖర్మ అని వదిలేస్తాను' అని తెలిపింది.ఇక సోనాక్షి సినిమాల విషయానికి వస్తే ఇటీవలే అమ్మడు టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. సుధీర్ బాబు హీరోగా నటించిన 'జటాధర' సినిమాలో ఓ కీలక పాత్ర పోషించింది. అమ్మడి పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. మరి ఆ గుర్తింపుతో తెలుగులో కొత్త అవకాశాలు అందుకుంటుందేమో చూడాలి. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రం నటిగా బిజీగా ఉంది. అయితే సోనాక్షి నటిగా ప్రయాణం ప్రారంభించి చాలా కాలమవుతున్నా? ఇంకా స్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. ఓ పెద్ద సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినా సోనాక్షి రేసులో వెనుకబడిన మాట మాత్రం వాస్తవం.

## అన్నీ తెలుసనుకుంటే పప్పులో కాలేసినట్లే!



# సంతాన ప్రాప్తిరస్తు పబ్లిక్ టాక్ ఏంటి..?




వందల కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించే స్టార్ సినిమాలే కాదు వెరైటీ కంటెంట్ తో వచ్చే చిన్న సినిమాలు అదే లో బడ్జెట్ సినిమాలను కూడా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రధానంగా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయాలనే ప్లాన్ తో వచ్చే సినిమాలకు ఎక్కువ స్కోప్ దొరుకుతుంది. అందుకే చిన్న సినిమాలన్నీ ప్రధానంగా కామెడీని బేస్ చేసుకునే చేస్తుంటారు. ఈ విధంగానే లాస్ట్ వీక్ ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వచ్చి సక్సెస్ అందుకుంది. ఈ వారం మరో సినిమా సంతాన ప్రాప్తిరస్తు సినిమా వచ్చింది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ దగ్గర నుంచి మిశ్రమ స్పందన వచ్చిన ఈ సినిమాకు పబ్లిక్ ఒపీనియన్ ఎలా ఉందో చూద్దాం.. ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు.. సంజీవ్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో విక్రాంత్, చాందిని చౌదరి లీడ్ రోల్స్ లో నటించారు. సినిమా టైటిల్ కు తగినట్టుగానే పిల్లలు పుట్టరనే ప్రాబ్లం ఉన్న హీరో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాక వచ్చే సమస్యలతోనే ఈ సినిమా కథ కథనం నడుస్తుంది. ఐతే ఎంచుకున్న పాయింట్ దాన్ని నడిపించిన తీరు ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేస్తున్నాయని రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఈ వీక్ ఆడియన్స్ ని మెప్పించేలా ఉందని ఆడియన్స్ రియాక్షన్ ఉంది. ఫ్యామిలీ ఆడియన్స్ ఓ సినిమాను బాగుంది అంటే అది కచ్చితంగా సక్సెస్ అవుతుంది. ఐతే ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎక్కువగా ఎంటర్టైనింగ్ గా ఉంది కాబట్టి సంతాన ప్రాప్తిరస్తు సినిమాకే ఆడియన్స్ ఇంట్రెస్ట్ ఉంది. పోటీగా వచ్చిన సినిమాలు వెరైటీ కథ కావడంతో ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, ఎంటర్టైన్మెంట్ ప్రధానంగా సంతాన ప్రాప్తిరస్తు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది. ఐతే సినిమాలో అక్కడక్కడ కాస్త ట్రాక్ తప్పినా వారు పెట్టిన టికెట్ కి వర్త్ వాచింగ్ అనిపించేలా ఈ సినిమా ఉందని అంటున్నారు. అంతేకాదు సినిమా రిలీజ్ ముందు ప్రమోషన్స్ కూడా సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు ప్లస్ అయ్యాయి. సినిమాలో లీడ్ పెయిర్ తో పాటు వెన్నెల కిషోర్ కామెడీ, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమఠం కూడా బాగా ఎంటర్టైన్ చేశారు. క్లైమాక్స్ లో ఎమోషన్ అయితే వర్క్ అవుట్.. ఇక సినిమాకు ఏదైతే బలంగా ఉండాల్సిన క్లైమాక్స్ కూడా ఎమోషనల్ గా కొంతమేరకు ఆడియన్స్ ని మెప్పించింది. అందుకే సంతాన ప్రాప్తిరస్తు ఈ వారం రిలీజైన సినిమాల్లో ఎంటర్టైన్మెంట్ కోరుకునే ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయిస్ అయ్యే ఛాన్స్ ఉందని ఆడియన్స్ చెబుతున్నారు. ఐతే సినిమాలో కొన్ని విషయాల్లో అక్కడక్కడ గాడి తప్పినా ఓవరాల్ గా ఏదైతే మేకర్స్ అనుకున్నారో దాని వరకు ఐతే బెటర్ అవుట్ పుట్ ఇచ్చారని ప్రేక్షకుల స్పందన వస్తుంది. సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు క్రిటిక్స్ రివ్యూ రేటింగ్ ఎలా ఉన్నా కూడా ఆడియన్స్ కు మాత్రం ఇదొక వన్ టైం వాచబుల్ ఎంటర్టైనింగ్ సినిమాలాగా వారు చెబుతున్నారు. అఫ్కోర్స్ సినిమాలో కొన్ని ట్రాక్ తప్పినా ఇంకాస్త బెటర్ స్క్రీన్ ప్లే ఉండి ఉంటే యునానిమస్ గా హిట్ టాక్ వచ్చే ఛాన్స్ ఉండేది.

# బావా బావమరుదులు రిస్క్ చేస్తున్నారా?

టాలీవుడ్ యంగ్ హీరోలు, బావా బావమరుదులు శర్వానంద్, రామ్ ప్రస్తుతం తమ అప్ కమింగ్ మూవీలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇద్దరూ బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. మంచి విజయం సాధించి గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. అందుకు గాను కొత్త చిత్రాల కోసం బాగా కష్టపడుతున్నారు. అందులో భాగంగా ఇప్పుడు రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా.. శర్వానంద్ బైకర్ మూవీలతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో మంచి అంచనాలే ఉన్నాయి. ఆయా చిత్రాల మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు ఆడియన్స్ నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక్క వీడియోతో సోషల్ మీడియా షేక్.. బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే షాక్.. అయితే ఇప్పుడు శర్వా, రామ్ రిస్క్ చేస్తున్నట్లు కనిపిస్తున్నారని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. వారిద్దరి సినిమాలు రెండూ కూడా అఖండ 2 తాండవం రిలీజ్ అయిన దగ్గర్లోనే విడుదల కానున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకాకు కాస్త గ్యాప్ అయినా ఉన్నా.. బైకర్ మూవీ అఖండ 2 వచ్చిన నెక్ట్ డేనే రానుంది. నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటిస్తున్న అఖండ-2.. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకుంది. ఇప్పటికే ప్రమోషన్స్ కూడా స్టార్ట్ అవ్వగా.. డిసెంబర్ 5వ తేదీన పాన్ ఇండియా రేంజ్ లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది. అక్కడికి వారం ముందు నవంబర్ 28వ తేదీన ఆంధ్రా కింగ్ తాలూకా విడుదల అవ్వనుంది. స్టార్ డైరెక్టర్ తో విలక్షణ నటుడు! దీంతో అనుకున్నట్లు అఖండ-2 మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయితే కచ్చితంగా రామ్ మూవీపై ఎఫెక్ట్ పడుతుంది. ఒకవేళ ఆంధ్రా కింగ్ తాలూకా హిట్ అయినా కూడా అఖండ-2 వచ్చాక సినీ ప్రియుల దృష్టి అటు మల్లుతుంది. అందుకే థియేట్రికల్ రన్ పై ప్రభావం పడనుంది. వారం వరకు ఓకే అయినా ఆ తర్వాత వసూళ్లు తగ్గుతాయి. అదే సమయంలో బైకర్ మూవీ డిసెంబర్ 6వ తేదీన రిలీజ్ కానుంది. అఖండ సీక్వెల్ ముందు ఆ సినిమా తట్టుకోవాలంటే అదిరిపోయే టాక్ రావాలి. ఎందుకంటే అఖండకు పోటీగా రిలీజ్ అవ్వడమంటే మామూలు విషయం కాదు. బైకర్ వసూళ్లపై కచ్చితంగా ప్రభావం ఉంటుంది. అందుకే రామ్, శర్వా రిస్క్ చేస్తున్నారని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. మరేం జరుగుతుందో.. బావ బావమరుదులు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రిజల్ట్ అందుకుంటారో వేచి చూడాలి.





Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com